TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY




మల్కాజిగిరి | సంపుటి : 01 సంచిక : 60 | మంగళవారం, మార్చి 24, 2026 , | పేజీలు - 08 వెల : 4/-

# మూసీ అభివృద్ధిని ఆపేస్తాం అనకండి


- మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు
- కావాలంటే ఆ ముగ్గురితో ప్రత్యేక కమిటీ
- ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తున్నాం
- మానవ తప్పిదాల వల్లే ఇవాళ అనేక సమస్యలు వస్తున్నాయి
- దూరం తగ్గించేందుకు మూసీపై ఎలివేటెడ్ కారిడార్లు వేస్తాం
- శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన



**హైదరాబాద్, మార్చి 23 :** తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవ ంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను బయ టకు తరలిస్తామని తెలిపారు. (సోమవారం) శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నగరంలో ఉన్న పరిశ్రమలను తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహ కరించలేదని ప్రశ్నించారు. కేంద్రం ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్ల తో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్ర ంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులై లోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.అసత్య ప్రచారాలు చేయొద్దు.పంజాగుట్ట, హైటెక్ సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మెట్రో విస్తరి స్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీ పైనా ఆరోపణలు.. అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం.మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా. లేకుండా జరిమానా విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదు.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం.. సహకరి ంచాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకో వాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండిం చిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను మేం తీసుకురా లేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు.మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి.హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు.

## విశాఖ ఉక్కు కంటే పెద్దది

# లక్ష మందికి ఉపాధి



**అనకాపల్లి జిల్లా :** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో సరికొత్త చరిత్రకు పునాది పడింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం భూమిపూజ చేశారు. ఆర్సెల్లార్ మిట్టల్ మరియు నిప్పన్ స్టీల్ సంయుక్తంగా సుమారు రూ.1.36 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో చేపడుతున్న ఈ మెగా ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కుమారస్వామి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ మరియు ఆర్సెల్లార్ మిట్టల్ అధినేత లక్ష్మీ మిట్టల్ పాల్గొన్నారు.విశాఖ ఉక్కు కంటే పెద్దది.. లక్ష మందికి ఉపాధిఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. "ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో ఈరోజు కొత్త చరిత్ర సృష్టించబోతున్నాం. ఇది విశాఖ ఉక్కు కర్మాగారం కంటే పెద్ద ఫ్యాక్టరీ. ఏపీ సత్తాను ప్రపంచానికి చాటిచెప్పే పరిశ్రమ ఇది" అని ఆనందం వ్యక్తం చేశారు. దాదాపు 5,465 ఎకరాల్లో విస్తరించి ఉండే ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభిస్తుందని ఆయన వెల్లడించారు.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలను సీఎం ప్రస్తావించారు. "మేం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి ఇప్పుడు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వైపు వెళ్తున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రికార్డు స్థాయిలో ఇక్కడ భూసేకరణ పూర్తి చేశాం" అని చెప్పారు. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేస్తామని, 2028 డిసెంబర్ నుంచే ఇక్కడ ఉక్కు ఉత్పత్తి ప్రారంభమవుతుందని ప్రకటించారు. భూములిచ్చిన రైతులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మోదీ సహకారం.. పవన్ మద్దతుప్రధాని మోదీ సహకారం వల్లే ఈ భారీ పరిశ్రమ సాధ్యమైందని, అలాగే తాను తలపెట్టిన ప్రతి పనికి బేషరతుగా మద్దతు ఇస్తున్న పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నానని చంద్రబాబు అన్నారు. ఈ ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడంలో ప్రణాళికాబద్ధంగా పనిచేసిన మంత్రి లోకేష్‌ను ఆయన అభినందించారు. ఇప్పటికే రాష్ట్రం రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించిందని, రాబోయే మూడేళ్లలో 22 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

# పశ్చిమాసియా సంక్షోభంపై

## పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం



**న్యూఢిల్లీ, మార్చి 23:** పశ్చిమాసియాలో (ఇరాన్-ఇజ్రాయెల్) యుద్ధం తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో, భారత ప్రధాని నరేంద్ర మోదీ నేడు లోక్‌సభలో కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ సంక్షోభం వల్ల భారత్‌పై పడే ప్రభావం, దౌత్యపరమైన వ్యూహాలు, భారత పౌరుల భద్రతపై ఆయన స్పష్టత ఇవ్వనున్నారు. ముడి చమురు ధరల పెరుగుదల, సరఫరాపై ప్రధాని ప్రకటన చేసే అవకాశం ఉంది. శాంతి పునరుద్ధరణకు భారత్ చేస్తున్న కృషి గురించి కూడా ప్రధాని పార్లమెంట్ కు వివరించబోతున్నారు.గత కొద్ది రోజులుగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న దాడుల వల్ల ప్రపంచ శాంతికి విఘాతం కలుగుతోందని భారత్ ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు, ప్రతిచర్యగా ఇరాన్ క్షిపణి ప్రయోగాలు పశ్చిమాసియాను మునుపెన్నడూ లేని విధంగా అస్థిరపరిచాయి.యుద్ధం వల్ల ఎవరూ గెలవరని, కేవలం చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమని ప్రధాని పునరుద్ఘాటించే అవకాశం ఉంది. గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రతపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించనున్నారు. ముడి చమురు ధరల పెరుగుదల, సరఫరా గొలుసులో తలెత్తే అంతరాయాలను ఎదుర్కోవడానికి భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని భరోసా ఇవ్వనున్నారు.యుద్ధ బాధితులకు మానవీయ సహాయం అందించే విషయంలో భారత్ తన బాధ్యతను నెరవేరుస్తుందని ప్రధాని స్పష్టం చేయనున్నారు. మరోవైపు, విపక్షాలు చమురు ధరలు పెరిగితే సామాన్యుడిపై పడే భారం గురించి ప్రభుత్వం నుండి స్పష్టత కోరుతున్నాయి. దీనిపై ప్రధాని తన ప్రసంగంలో సమాధానమిచ్చే అవకాశం ఉంది.ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా, గ్లోబల్ సౌత్ దేశాలకు ప్రతినిధిగా, ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో భారత్ ఎటువంటి మధ్యవర్తిత్వం వహించబోతోందనేది అంతర్జాతీయంగా ఆసక్తి రేకెత్తిస్తోంది. పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణకు భారత్ తన వంతు కృషి చేస్తుందని ప్రధాని మోదీ తన ప్రసంగం ద్వారా ప్రపంచ దేశాలకు సందేశం ఇచ్చే అవకాశం ఉంది.

## 5 రోజులు దాడులు చేయబోమని

# ట్రంప్ కీలక ప్రకటన



**అమెరికా :** ఇరాన్‌పై దాడులకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. హర్మూజ్ జలసంధిని తెరవాల ంటూ ఇరాన్‌కు విధించిన 48 గంటల గడువుపై వెనక్కి తగ్గారు. రెండ్రోజులుగా ఇరా న్‌తో చర్చలు ఫలవంతంగా జరగడంతో దాడ ులను విద్యుత్, ఇంధన సదుపాయాలపై దాడు లను ఐదు రోజులు వాయిదా వేస్తున్నట్లు ప్రకటి ంచారు. ఈ నిర్ణయంపై స్పందించిన ఇరాన్ ట్రంప్ భయపడ్డారని ఎద్దేవా చేసింది. తాము ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎలాంటి చర్చలు జరపలేదని స్పష్టంచేసింది. ట్రంప్ నిర్ణయంతో ముడిచమురు ధర అమాంతం పడిపోయింది. హర్మూజ్ జలసంధిని తెరవాలంటూ ఇరాన్‌కు విధించిన 48 గంటల డెడ్‌లైన్‌ను ట్రంప్ వాయిదా వేశారు.

## ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు

# హైకోర్టు నోటీసులు



**హైదరాబాద్, మార్చి 23:** ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దానం నాగేందర్ పార్టీ మారలేదంటూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టులో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సవాల్ చేశారు. దీనిపై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో పాటు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో వివరణ ఇవ్వాలని వారిని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణను ఏప్రిల్ 16వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.2023 ఏడాది చివరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా దానం నాగేందర్ బరిలో దిగి గెలిచారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయింది. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతోపాటు ఆ పార్టీలోని ముఖ్య నేతలంతా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ అసెంబ్లీ స్పీకర్‌ను బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు కోరారు. దీనిపై స్పీకర్ విచారణ చేపట్టకపోవడంతో.. వారు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ విచారణ జరిపి.. ఎవరూ పార్టీ ఫిరాయింపునకు పాల్పడలేదని తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.2024లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీఫారమ్ తీసుకుని ఎంపీగా దానం నాగేందర్ ఎన్నికల బరిలో దిగారని బీజేపీ ఎమ్మెల్యే పిటిషన్ దాఖలు చేశారు. ఆయన తీసుకున్న జీతభత్యాలను వెనక్కి తీసుకోవాలంటూ కోర్టులో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.

## బీజేపీ నేతలను అరెస్ట్ చేయడం

# అప్రజాస్వామిక చర్య



**ఢిల్లీ, మార్చి 23 :** సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి .తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజాగ్రహాన్ని అణిచి వేయలేరని చెప్పుకొచ్చారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానా లకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదని అన్నారు.ప్రతిపక్షాలకు ఆ హక్కు లేదా..?బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుతో సహా సీనియర్ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకొన్న కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదని అభద్రతాభావానికి అద్దంపడుతోందని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణలో ప్రజల సమస్యలపై ప్రభుత్వ తీరును నిరసించే హక్కు కూడా ప్రతిపక్షాలకు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వ చేస్తోందని ఆగ్రహించారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన నడుస్తోందా..? లేక పోలీస్ బలగాలతో పాలిస్తున్నారా..? అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న బీజేపీ నేతలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని హెచ్చరించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగించాలనుకోవడం ప్రభుత్వం భ్రమ మాత్రమేనని చెప్పుకొచ్చారు. అరెస్టులు, లాఠీచార్జీలతో ప్రజాసమస్యలపై బీజేపీ చేస్తున్న పోరాటాన్ని అణచివేయలేరని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## తమిళనాడులో ఎన్డీయే సీట్ల పంపకాల ఖరారు

# అన్నాడీఎంకేకు 170, బీజేపీకి 27 సీట్లు



**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంప కాలను నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ సోమ వారంనాడు పూర్తి చేసింది. ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం ప్రధాన కార్య దర్శి ఎడప్పాడి కె పళనిస్వామి, బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జి, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో సీట్ల పంపకాలు ఖరారయ్యాయి. చెన్నైలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీజేపీ తమిళనాడు విభా గం చీఫ్ నయనార్ నాగేంద్రన్, పీఎంకేఅధ్యక్షు డు అన్బుమణి రామదాస్, అమ్మ మక్కల్ మున్నే ట్ర కళగం( ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకర్ కూడా పాల్గొన్నారు.పంపకాలు ఇలా.సీట్ల పంప కాల ఒప్పందం ప్రకారం.. రాష్ట్రంలోని మొత్తం 234 స్థానాలకు 27 స్థానాల్లో బీజేపీ పోటీ చేయనుంది. 2021లో బీజేపీకి కేటాయించిన సీట్ల కంటే 7 సీట్లు ఎక్కువగా ఈసారి కేటాయి ంచారు. పీఎంకేకు 18, ఏఎంఎంకేకు 11 సీట్లు కేటాయించారు. అన్నాడీఎంకేకు సింహభాగం సీట్లు లభించాయి. 170కి పైగా సీట్లలో అన్నాడీఎంకే పోటీ చేయనుంది.ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం: పీయూష్ గోయల్సీట్ల పంపకాలపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, తామంతా ఒక కుటుంబమని, కలిసికట్టుగా విజయం కోసం పోరాతామని చెప్పారు. 27 సీట్లతో తాము సంతృప్తిగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర సంస్కృతిని స్టాలిన్, ఉదయనిధి అవమానించారని, ప్రజలు కూడా విసుగెత్తిపోయారని, ఈ ఎన్నికలను తాము స్వీప్ చేస్తామని చెప్పారు.

# రైతు భరోసా ఎగ్గొట్టారు

# పంట బీమా ఎత్తేశారు



**హైదరాబాద్, మార్చి 23 :** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం శాసనసభలో బడ్జెట్ పై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎకరానికి రూ. 15 వేల పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పి, ఇప్పుడు రైతులకు సుమారు రూ. 19 వేల కోట్లు బాకీ పడ్డారని ఆయన మండిపడ్డారు.రైతు భరోసాపై నిలదీతప్రభుత్వం రైతులకు ఇస్తామన్న 'రైతు భరోసా' నిధులపై హరీష్ రావు స్పష్టత కోరారు. "ఎన్నికల ముందు ప్రతి రైతుకు ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. నాట్ల సమయంలో ఇవ్వాల్సిన ఈ నిధులను, ఇప్పుడు పంట కోతల సమయం వచ్చినా ఇవ్వట్లేదు. అసలు మీరు ఎగ్గొట్టిన ఈ రైతు భరోసా నిధులను ఎప్పుడు ఇస్తారో చెప్పాలి" అని డిమాండ్ చేశారు. రైతుల ఖాతాల్లో జమ కావాల్సిన వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం తొక్కిపెట్టిందని ఆయన ఆరోపించారు.పంట బీమాకు మోక్షం ఎప్పుడు?ఈసారి బడ్జెట్‌లో పంట బీమా (జతీశీజూ ×అంబతీుఅఎవ) ప్రస్తావనే లేకపోవడంపై హరీష్ రావు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "గత బడ్జెట్‌లో ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. ఈ బడ్జెట్‌లో పంటల బీమాను పూర్తిగా ఎత్తేశారు. రైతులు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతే ఆదుకునే నాథుడే కరువయ్యారు. రెండున్నరేళ్లుగా గ్యారెంటీ హామీలు ఎందుకు అమలు కావట్లేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి" అని నిలదీశారు. ప్రభుత్వం తన తప్పులను సరిదిద్దుకోకుండా, ఆత్మవిమర్శ చేసుకోకుండా కాలం వెళ్లదీస్తోందని విమర్శించారు.

మంగళవారం,
మార్చి 24, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ రవి ఆదేశాల మేరకు.ఎల్లంపేట గర్భిణీలకు ప్రత్యేక రక్త పరీక్షలు

**- డాక్టర్ పవన్ కుమార్**






**నమస్తే భారత్:-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎల్లంపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ రవి ఆదేశాల మేరకు డాక్టర్ పవన్ కుమార్ గర్భిణీలకు వైద్య పరీక్షలు చేసి, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీలు గర్భధారణ సమయంలో సరైన పోషకాహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఆహార నియమాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, సూపర్వైజర్ లక్ష్మికుమారి, ఏఎన్ఎంలు మోహినమ్మ, హుస్సేన్ బీ, ల్యాబ్ టెక్నీషియన్ అనిత మరియు , గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# అబ్బాయిపాలెం లో ఘనంగా భగత్ సింగ్



**నమస్తే భారత్ :-మరిపెడ**
భగత్ సింగ్, సుఖదేవ్ రాజ్ గురు స్ఫూర్తితో యువత ఆదర్శంగా ఉండాలని, ఎలాంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా తన విలువైన జీవితాలను కాపాడుకోవాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న అన్నారు. సోమవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో సిపిఐ (ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు వార్డు సభ్యురాలు నందిపాటి ఉప్పలమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిన్నా లచ్చన్న మాట్లాడుతూ దేశ స్వాతంత్రం ఉద్యమంలో పాల్గొనీ చిన్నతనంలోనే తన ప్రాణాలను దేశం కోసం త్యాగం చేసిన గొప్ప విప్లవ వీరులు భగత్ సింగ్ సుఖదేవ్ రాజగోరులకు నేడు దేశవ్యాప్తంగా ఘనమైన నివాళులు అర్పిస్తున్నారన్నారు. వారి స్ఫూర్తితో నేటి యువతరం ముందుకు సాగాలని యువత గంజాయి గుటక ఇతర మత్తు పదార్థాలకు అలవాటు గుర్రై విలువైన జీవితాలను కోల్పోతున్నారని, దానిని నియంత్రించవలసిన ప్రభుత్వాలు నమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నట్లు లచ్చన్న ఆరోపించారు. మరోపక్క అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో పేద దేశాలపై అమెరికన్ సామ్రాజ్యవాదం దాడులకు తెగబడుతూ ఇరాన్ పై దాడులు చేస్తున్న విషయం అందరికి తెలిసిందే అన్నారు. దాని యొక్క ప్రభావం మన దేశంపై తీవ్రమైన ఒత్తిడి పెరిగిందని ఎగుమతులు దిగుమతులు విషయంలో అమెరికా అడుగులకు మడుగులు ఒత్తుతూ మనదేశ పాలకులు.వ్యవహరిస్తున్నారన్నారు. మన పాలకుల తీరుతో దేశంలో గ్యాస్ నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి ప్రజలపై కొనుగోలు భారం పడిందన్నారు. దేశ గురువుగా చలామణి అవుతున్న మన ప్రభుత్వ పెద్దలు.అంతర్జాతీయ పరిస్థితులపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. అమెరికన్ సామ్రాజ్యవాదం పెట్టుబడుదారి సమాజం పతనం అవుతున్న పరిస్థితులు ఉన్నాయని, రానున్న రోజుల్లో నేటి యువతరం వామపక్ష ఉద్యమాల వైపు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) మండల నాయకులు నందిపాటి వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జినక ప్రమోద్, సీనియర్ నాయకులు జనక ఉపేందర్, నాయకులు జనక ఎర్ర వెంకన్న, జిన్న మాధవి, సైదులు, జామ్మూర్తి, కామిడ్ల వెంకన్న, రాములు, పార్వతి, ఉప్పలమ్మ, తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ అంకిత్





**నమస్తే భరత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
కొత్తగూడెం పట్టణంలో సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న పలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ హై స్కూల్, సెయింట్ మేరీస్ హై స్కూల్, బాబు క్యాంపు పీఎం శ్రీ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా జరుగుతున్నాయా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. త్రాగునీరు, విద్యుత్, సరైన కూర్చునే ఏర్పాట్లు, గదుల పరిశుభ్రత, ప్రశాంత వాతావరణం వంటి అంశాలను పరిశీలించి, అవసరమైన చోట్ల తక్షణమే మెరుగులు చేర్చాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయగల వాతావరణాన్ని కల్పించాలన్నారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఎలాంటి అక్రమాలు, మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం ఇవ్వకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో నియమించిన ఇన్విజిలేటర్లు, సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. పరీక్షల పారదర్శకతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 (బి) అమలు, భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తు వంటి అంశాలపై కూడా కలెక్టర్ సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద అనవసరంగా గుంపులు గుమికూడకుండా చర్యలు తీసుకోవాలని, బయటి వ్యక్తుల ప్రవేశాన్ని నియంత్రించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో భాగంగా కలెక్టర్ విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. సింగరేణి కాలరీస్ హై స్కూల్ సహా అన్ని పరీక్షా కేంద్రాల్లో 100 శాతం హాజరు నమోదైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ తనిఖీలు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఐటిడిఏ గురుకులాల్లో భారీ అవినీతి:బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లంబాడ హక్కుల పోరాట సమితి డిమాండ్



**నమస్తేభారత్:టేకులపల్లి,మార్చి 23** భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని గిరిజన గురుకుల విద్యాలయాల్లో అవుట్‌సోర్సింగ్ నియామకాలు మరియు బదిలీల్లో భారీ ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయని లంబాడ హక్కుల పోరాట సమితి ఆరోపించింది. ఈ మేరకు సోమవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి(పిఓ) సమితి ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ,2023–24 విద్యా సంవత్సరానికి గాను ఈఎంఆర్ఎస్ (ఏకలవ్య) పాఠశాలల్లో ఎలక్ట్రీషియన్ మరియు ప్లంబర్ పోస్టుల భర్తీలో పారదర్శకత లోపించిందని మండిపడ్డారు. అర్హత కలిగిన స్థానిక అభ్యర్థులను పక్కన పెట్టి,భారీగా నగదు వసూలు చేసి అనర్హులకు పోస్టులు కట్టబెట్టారని వారు ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా,ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఒక్కో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి నుండి సుమారు ?50,000/- లంచం తీసుకుని బదిలీలు చేశారని పేర్కొన్నారు. మహిళా గురుకులాల్లో పురుష అభ్యర్థులను నియమించకూడదనే కనీస నిబంధనను పక్కన పెట్టి,ఆర్ సి ఓ స్వార్థ ప్రయోజనాల కోసం నియామకాలు చేపట్టారని ఆరోపించారు. నిరుద్యోగ గిరిజన యువతకు అన్యాయం చేస్తున్న ఆర్ సి ఓ మరియు ఇతర అధికారుల తీరుపై తక్షణమే విచారణ జరిపించాలని, బాధ్యులను విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐటిడిఏ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు మరియు బాధిత అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి: జిల్లా కలెక్టర్ అంకిత్.





**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
జిల్లా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి పంటల దిగుబడులను గణనీయంగా పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. సోమవారం రామవరం కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళా మరియు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంట వ్యాధి నివారణకు సంబంధించి నిర్వహిస్తున్న జాతీయ ఉచిత టీకాల కార్యక్రమంపై అవగాహన కల్పించే గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జెండా ఊపి టీకాల కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. కిసాన్ మేళా సందర్భంగా వ్యవసాయం, కృషి విజ్ఞాన కేంద్రం, పశుసంవర్ధక రంగాలకు సంబంధించిన వివిధ స్టాళ్లను కలెక్టర్ ప్రారంభించి సమగ్రంగా పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పద్ధతులు, నాణ్యమైన విత్తనాల వినియోగం, పంటల నిర్వహణ విధానాలు, వ్యవసాయ యంత్రాల వినియోగం, పంట రక్షణ చర్యలు, నీటి సంరక్షణ పద్ధతులపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులు, అకాల వర్షాలు, వడగళ్ల వానలు వంటి సవాళ్లను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ మరియు ఆధునిక పద్ధతులను అనుసరించడం అత్యవసరమని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక మార్పులను రైతులు స్వీకరించి, ఆధునిక విధానాల ద్వారా ఖర్చులను తగ్గిస్తూ దిగుబడులను పెంచుకోవచ్చని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శిక్షణలు, శాస్త్రవేత్తల సలహాలు, ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట మార్పిడి విధానాలను అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు పంటల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సంప్రదాయ వ్యవసాయంతో పాటు వాణిజ్య పంటల సాగు, మిశ్రమ పంటల విధానం, పశుసంవర్ధక రంగాన్ని అనుసంధానం చేసుకోవడం ద్వారా రైతుల ఆదాయం పెంపొందించుకోవచ్చని వివరించారు. ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కిసాన్ మేళా నిర్వహించబడిందని, రైతులకు ఒకే వేదికపై ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ మేళా ద్వారా రైతులు కొత్త పద్ధతులను నేర్చుకుని వాటిని తమ పొలాల్లో అమలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురం లలిత, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, త్రీ ఇంక్లైన్ సర్పంచ్ ఈసం ప్రవల్లిక, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ భరత్, ఆత్మ చైర్మన్లు వీరభద్ర రావు, బుచ్చిబాబు, బోడా మంగీలాల్, శాస్త్రవేత్తలు, తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ‘పెన్షనర్ల సమస్యల సాధనకై నిరంతరం కృషి’



**కోదాడ, మార్చి 23 :** విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికైన రావెళ్ల సీతారామయ్యకు కోదాడ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా అభినందన సభ నిర్వహించారు. యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో ముఖ్య అతిథిగా డాక్టర్ జాస్తి సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. సీతారామయ్య కేవలం నాయకుడిగానే కాకుండా పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి, సంఘానికి మధ్య సమన్వయకర్తగా ఒక గొప్ప రూపశిల్పిగా కృషి చేస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం సీతారామయ్య మాట్లాడుతూ పెన్షనర్ల శ్రేయస్సు కోసం వారి హక్కుల సాధనకు తన శక్తి మేరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానన్నారు. ఈ సందర్భంగా సీతారామయ్య దంపతులను జిల్లా, వివిధ మండలాల శాఖల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మన బోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షుడు వి.జానయ్య, ఉపాధ్యక్షులు యస్దాని, భ్రమరాంబ, సంయుక్త కార్యదర్శి భూపాల్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి హాజీ నాయక్, బాలేమియా, నీరజ, మణిరాం, శంబయ్య, తిరపమ్మ, పొనగండ్ల చిన వీరారెడ్డి, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# యువతకు నిత్య చైతన్య స్ఫూర్తి భగత్సింగ్ త్యాగం

**భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా యుద్ధోన్మాదం పై పోరుసల్పాలి**
**నల్లు సుధాకర్ రెడ్డి ఏ ఐ వై ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు**




**నమస్తే భారత్ :-మహబూబాబాద్**
నాటి నుండి నేటి వరకు యువతకు నిత్య చైతన్య స్ఫూర్తిగా నిలుస్తున్న భగత్ సింగ్ త్యాగాల స్ఫూర్తిగా అమెరికా సామ్రాజ్యవాదంపై పోరు సల్పాలని మాజీ ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కురవి మండల కేంద్రశీలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల 95 వ వర్ధంతి సందర్భంగా ఏఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ ల ఆధ్వర్యం లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతావని విముక్తి. కోసం. ఆంగ్లేయ సామ్రాజ్యవాదుల పై తిరుగుబాటు బావుట ఎగురవేసి, మొక్కవోని ధైర్య సాహసాలతో 23 సంవత్సరాలయవ్వనంలోనే ఉరికంభం ఎక్కి, దేశ స్వతంత్రం కోసం లక్షలాదిమంది యువకులను పాల్గొనే విధంగా స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. నేటికీ భగత్ సింగ్ రాజ్ గురు సుక్ దేవ్ ల త్యాగాలు యువతకు ఉత్తేజాన్ని, స్ఫూర్తినిస్తూ, మతోన్మాద, ఫాసిస్ట్ ,సామ్రాజ్యవాద శక్తులపై తిరగుబాటుకు ప్రేరణగా నిస్తున్నాయని, ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా, దేశాల సార్వభౌమత్వ రక్షణకై యువత ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు తురక రమేష్, పోలేపాక వెంకన్న, బుడమ వెంకన్న దూదికట్ల సారయ్య,బొల్లం విజయ్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సాయికుమార్, సంగెం జిన్నీ, బొడ్డు ఉదయ్ తేజ్, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, దుశీద్ర వేణు, బయ్య జెస్సు, బాలు, నాగరాజు, సుమంత్, ఉదయ్ పాల్గొన్నారు

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం బొమ్మేన గ్రామంలో ఈత వనాన్ని అగ్రవర్ణాల వారు నరికి వేసిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు గౌడ సంఘ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.



**జగిత్యాల, తేదీ: 23-03-2026**
ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ బొమ్మేన గ్రామంలో జరిగిన ఈ ఘటన సామాజిక న్యాయానికి విరుద్ధమని, బలహీన వర్గాల హక్కులను కాలరాస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి, వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే, జిల్లా స్థాయిలో అన్ని సబండ వర్గాల మద్దతుతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ.ఎస్సి ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షులు ,మనలా కిషన్ గారు. జగిత్యాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు. డా. గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్ బీసీ ఎస్సీ ఎస్టీ ,జగిత్యాల జిల్లా కార్యదర్శి ,గౌడ్ సంఘం జిల్లా కమిటీ సభ్యులు సల్లూరి రాజు గౌడ్,ధర్మసామాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు. శివ గారు. ప్రతినిధులు, గ్రామస్థులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీడియా పేరుతో సోషల్ మీడియా వేదికగా బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతున్న వారిపై పోలీసులు నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలి

**- షాద్ నగర్ డివిజన్ పోలీస్ అధికారులు డిసిపి, ఏసిపి, సీఐ ,ఎస్ఐ దృష్టి పెట్టాలి.**



**- టియుడబ్ల్యూజే (ఐజేయు) కార్యాలయం ప్రెస్ మీట్ లో డిమాండ్**

**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 23:** మీడియా జర్నలిస్టుల పేరుతో సోషల్ మీడియా వేదికగా కొందరు వ్యక్తులు బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న వారి పై పోలీసులు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని .టియుడబ్ల్యూజె(ఐజేయు)షాద్ నగర్ డివిజన్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూర్గుల ఫణీంద్ర, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ నాయక్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇలియాజ్,సంయుక్త కార్యదర్శి అల్వాల దర్శన్ గౌడ్,కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సమీ, టియు డబ్ల్యూ(ఐజేయు)షాద్ నగర్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో వారు మాట్లాడుతూ షాద్ నగర్ లో జరుగుతున్న పలు సంఘటనలకు స్పందిస్తూ మీడియాతో మాట్లాడారు. అధ్యక్షులు బూర్గుల ఫణీంద్ర మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొంతమంది సోషల్ మీడియా ముసుగులో మోసాలకు పాల్పడుతూ మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తున్న వారిపై పోలీస్ శాఖ వారు గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని.కోరుతున్నాము.సోషల్ మీడియా ముసుగులో బ్లాక్ మెయిల్ కు ప్రదర్శిస్తున్న కొందరి ప్రవర్తనతో నిజాయితీగా పనిచ్చేస్తున విలేకరులకు చెడ్డపేరు వస్తుంది కాబట్టి బ్లాక్మెయిల్ లకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సోషల్ మీడియాలో నిత్యం జరుగుతున్న తంతును పోలీసులు నిఘా పెట్టాలని వారు కోరారు.

# మరిపెడ లో ఘనంగా భగత్ సింగ్ 95వ వర్ధంతి కార్యక్రమం

**- బోడపట్ల రాజశేఖర్ అధ్యక్షతన**
**- సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్**



**నమస్తే భారత్ :-మరిపెడ**
సామ్రాజ్యవాదం మతోన్మాదం పై పోరాటమే భగత్ సింగ్ కు నిజమైన నివాళి అని సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ అన్నారు.సోమవారం పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి కార్యక్రమం బోడపట్ల రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో మధుసూదన పాల్గొని.మాట్లాడుతూ భగత్ సింగ్ నాటి బ్రిటీష్ సామ్రాజ్యవాదం, వలస పాలనను ఎదిరించి దేశ ప్రజలందరినీ ఒక్కతాటిపై నిలిపి వీరోచితంగా పోరాడి బ్రిటీష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టి, దేశాన్ని విముక్తి చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవకారుడు భగత్ సింగ్.అని అన్నారు.ఇంక్విలాబ్ జిందాబాద్, సామ్రాజ్యవాదం మూర్ధాబాద్ అని తను ఇచ్చిన నినాదం కోట్లాది మందికి ఎంతో స్ఫూర్తినిచ్చిందని స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు నడిపింది. చావును సైతం దిక్కరించిన, అతని ధైర్య సాహసాలు త్యాగం, దేశభక్తి, దృఢ సంకల్పం నేటికీ కూడా భారత ప్రజల మనసుల్లో శిరస్మనీయంగా వెలుగొందుతూ, భగత్సింగ్ అనేక పోరాటాలకు నిత్యం స్ఫూర్తినిస్తూనే ఉన్నాడని అన్నారు.భగత్ సింగ్ తాము సాగించే పోరాటం కేవలం, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికే కాక, మొత్తం సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం అని చెప్పాడు.నేడు ప్రపంచం మీద, అమెరికా సామ్రాజ్యవాదం అత్యంత దుర్మార్గంగా,ఏకపక్షంగా తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తుంది. ఆక్రమణలు, దురాక్రమణలకు పాల్పడుతున్నది. ప్రపంచ దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తుంది. ప్రజలు, పసిపిల్లలను సహితం నిర్ధాక్షిణ్యంగా హతమారుస్తుంది. ప్రపంచ శాంతికి విఘాతం కల్పిస్తుంది. బరితెగించిన అమెరికా సామ్రాజ్యవాదం, తన వ్యాపార సామ్రాజ్య విస్తరణ, ప్రపంచ ఆదిపత్యం కోసం యుద్ధాలు, విధ్వంసాలకు దిగుతున్న సందర్భంలో, నాడు సామ్రాజ్యాధిపత్యం పై పోరాడి వీర మరణం పొందిన, దేశం గర్వించదగ్గ గొప్ప దేశభక్తుడు సోషలిస్టు విప్లవకారుడు అయిన భగత్ సింగ్ ను దేశంలో స్మరించుకుంటున్నాం అని అన్నారు.సామ్రాజ్యవాదాన్ని ప్రఘటించి పోరాడిన భగత్ సింగ్ చైతన్య స్ఫూర్తి ఈ దేశానికి అవసరం. స్వాతంత్రానికి ముందు బ్రిటిష్ వలసవాదం పై పోరాడిన చరిత్ర మనది. అలాంటి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటస్ఫూర్తిని దేశం మరింత కొనసాగించాల్సిన అవసరం ఇది. అందుకనే భగత్ సింగ్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట మార్గం కావాలి ఇప్పుడని అన్నారు.బరితెగిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదం, ప్రపంచ పోలీసు లాగా వ్యవహరిస్తూ, ఆధిపత్యాన్ని ఎదిరిస్తున్న, దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తూ, విధ్వంసాలు సృష్టిస్తుంది. దేశాలను ఆక్రమించడమే కాదు, దేశాధ్యక్షులను సైతం ఎత్తుకెళ్లి బంధించడం,లేదా చంపడమే చేస్తుంది. అంతర్జాతీయ న్యాయ చట్టాలను ఉల్లంఘిస్తుంది. ఆయా దేశాల అంతరంగిక వ్యవహారాల్లో అక్రమంగా చొరబడి సంపదల కొల్లగొడుతుంది. మానవ హణనానికి పాల్పడుతుంది. సామ్రాజ్యవాదం అనేది ఎప్పుడు ప్రపంచ వినాశనాన్ని కోరుకుంటుందని అన్నారు. సామ్రాజవాదానికి వ్యాపార మార్కెట్లు కావాలి, తప్ప ప్రపంచ ప్రజల ప్రయోజనాలు దానికి పట్టవు.సామ్రాజ్యవాదం అనేది దోపిడీ కుతంత్రాలతో నిండిన భారీ కుట్ర తప్ప, మరొకటి కాదని చెప్పాడు. ఒక మనిషిని, మరొక మనిషి, ఒక దేశాన్ని మరొక దేశం దోచుకునేదే సామ్రాజ్యవాదం. తమ కోర్టులు, చట్టాల ద్వారా అధర్మంగా, హత్యలకు పాల్పడడమే కాదు, సాధారణ ప్రజల పై అత్యాకాండలకు, వినాశనాలకు, యుద్ధాలు వంటి భయంకరమైన నేరాలకు పాల్పడుతుంది అన్నాడు.సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమే కాదు, ఈ దేశంలో సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పడమే తమ అంతిమ లక్ష్యమని భగత్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ఒక వ్యక్తిని మరొక వ్యక్తి, ఒక జాతిని, మరొక జాతి దోపిడి చేయని, వర్గ రహిత సమాజం తమ లక్ష్యం అని ప్రకటించారు. సామ్రాజ్యవాదం, దాని ప్రపంచ ఆదిపత్యం ఏ రూపంలో ఉన్నా, దానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చాడని అన్నారు.సామ్రాజ్యవాదం అనేది ప్రపంచానికి ఎన్నటికైనా అత్యంత ప్రమాదకారిగా మారనుందని భగత్ సింగ్ అప్పుడే ఊహించాడు. నేడు సరిగ్గా అదే జరుగుతుంది. అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ పోలీసు లాగా వ్యహరిస్తుంది. అమెరికా ఆంక్షలు ధిక్కరించి, అమెరికా ఆధిపత్యానికి లొంగకుండా స్వతంత్రంగా వ్యవహరిస్తున్న, దేశాలన్నింటిని లక్ష్యంగా చేసుకొని ఆక్రమించుకుంటానని శపథం చేస్తుందని అన్నారు.అమెరిక మన దేశంపై కూడా అనేక ఆంక్షలు విధిస్తూ, ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తుంది . దేశంపై సుంకాల పేర, వాణిజ్య యుద్ధం సాగిస్తుంది. దేశ ప్రయోజనాలకు తీవ్రంగా నష్టం చేస్తున్న , అమెరికా దుశ్చర్యలపై మోడీ మౌనం వహిస్తున్నాడు. అమెరికా సామ్రాజ్యవాదులతో మిలాఖాత్ అయ్యి, దేశ సార్వ బౌమత్వాన్ని అమెరికా కాళ్ళ దగ్గర తాకట్టు బిడుతూ లొంగూ బాటు ప్రదర్శిస్తూన్నారు. సుంకాలు విధిస్తూ దేశానికి తీవ్రనష్టం చేస్తున్నా, దేశం పట్ల అవమానకరంగా వ్యహరిస్తున్నా, ఎదురు చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు.దేశ పాలకులు. మన దేశ స్వతంత్ర విదేశాంగ విధానంలో అమెరికా జోక్యం మరింత పెరుగుతుంది. బయటి దేశాలతో వాణిజ్య సంబంధాలు ఎలా ఉండాలో, దౌత్య సంబంధాలు ఎలా కొనసాగించాల నిధి అమెరికా నిర్దేశిస్తుంది. దేశానికి అవసరమైన ఆయిల్ ఎవరి దగ్గర కొనాలో కూడా అమెరికా నిర్దేశించడం సిగ్గుచేటు. బ్రిటీష్ వలసవాదం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన వారసత్వం కలిగిన దేశం మనది.ఇప్పుడు అమెరికా ముందు మోకరిల్లడం దేశానికి అవమానకరం.ఈ సందర్భంలో మనకు భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి కావాలి ఇప్పుడు.భగత్ సింగ్ ను ఉరి తీయుటకు ముందు ఇచ్చిన అంతిమ సందేశంలో, భారత దేశంలో పోరాటం స్వప్రయోజనాల కోసం సామాన్యుల శ్రమను కొద్దిమంది దోపిడీదారులు దోసుకున్నంతకాలం కొనసాగుతుందని అంటాడు. ప్రజలను దోచుకునే దోపిడీదారులు, స్వదేశీ వాళ్ళా,విదేశీ పెట్టుబడిదారులా అనేదానితో నిమిత్తం లేదంటాడు. సామ్యవాదాన్ని ఆయన శాస్త్రీయంగా నిర్వహిస్తూ, పెట్టుబడుదారితనాన్ని, వర్గాధిపత్యాన్ని నిర్మూలించేదే నిజమైన సామ్యవాదమనీ చెబుతాడు. మార్క్సిజాన్ని, వర్గ దృక్పథాన్ని ఆయన పూర్తిగా ఆమోదించాడని అన్నాడు.భగత్ సింగ్ సామ్రాజవాదానికి, మతం, మతతత్వ రాజకీయాలకు, దోపిడీకి మాత్రమే మతోన్మాదానికి కూడా వ్యతిరేకి. అతను ఎప్పుడూ తనను నాస్తికుడుగానే భావించాడు. నేను నాస్తికుడు ఎందుకు అయ్యాను అంటూ తాను రాసిన వ్యాసంలో ఈ దేశంలో కులం,మతతత్వం, మతోన్మాదం పట్ల ఆయన ఆలోచనలు స్పష్టం చేస్తాయి. మతం వ్యక్తిగతం, మతతత్వం మన శత్రువు అని ఆయన స్పష్టం చేశాడు. మత విద్వేషంతో రగిలిపోతున్న హంతకులు ఎదుటివాడు వ్యక్తిగతంగా, ఏదో నేరం చేసినందుకు వాడిని చంపడం లేదని, వాడు హిందూ లేదా ముస్లిం లేదా సిక్కు మతాల వారిగా మనుషులను విభజిస్తూ ,ఆ మత కోణంలోనే చంపుతున్నారని వ్యాఖ్యానించారు.నేటి పరిస్థితుల్లో దేశమంటే, మతమే అన్న విధంగా మనుషులను విడగొట్టి, వైషమ్యాలు సృష్టిస్తున్నారు. మతానికి అతీతంగా వ్యవహరించే కొత్తతరం యువత రాబోతున్నదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి వ్యక్తిని ముందుగా మానవుడుగా, ఆ తర్వాత భారతీయుడుగా ఆయన గుర్తించాడు. మతం, మూడవిశ్వాసాల నుండి ప్రజలను విముక్తి చేయాల్సిన అవసరాన్ని భగత్ సింగ్ గుర్తించాడు. మతోన్మాదం వలసవాదం కంటే కూడా ప్రమాదకరమైనదని భగత్ సింగ్ చెప్పాడని అన్నారు.కుల సమస్య, అంటరానితనం పాటించడాన్నీ తీవ్రంగా వ్యతిరేకించాడు. పెంపుడు కుక్కను.ఒల్లో .కూర్చోబెట్టుకుంటాం, కానీ సాటి మనిషినీ ముట్టుకుంటే మహిల పడిపోతాం ఎంత సిగ్గుచేటు. ఈ మాటలు షహీద్ భగత్ సింగ్ అంటరానితనం సమస్యపై రాసిన వ్యాసంలోనివి. మనదేశంలో ఉన్నన్ని దుర్భర పరిస్థితులు ప్రపంచంలో ఏ దేశంలోనూ ఉండవు. కులం పేరుతో వివక్షత పాటించడం, గుల్లలోకి.నిరాకరించడం,దాడులు, దౌర్జన్యాలు చేయడం నేటికి కూడా పాలక ప్రభుత్వాలు అమలు చేస్తున్నవి. నేడు దేశానికి మతోన్మాదం, మతతత్వ రాజకీయాలు అత్యంత ప్రమాదకరంగా మారినవి. ఒకపక్క సామ్రాజ్యవాద దాడి, మరోవైపు మతోన్మాద దాడి జరుగుతుంది. అమెరికా సామ్రాజ్యవాదం దేశంలోని కార్పొరేట్ ,మతతత్వ వాదులతో జతకట్టి ఈ దేశం మీద జంటగా దాడి చేస్తున్నది. దేశం పేరుతో ద్వేషం , విద్వేషాలు నింపుతున్నారు. ప్రశ్నించడం నేరంగా చూస్తున్నారు. కార్పొరేట్, మతతత్వ రాజకీయాలకి వ్యతిరేకంగా మాట్లాడితే దేహద్రోహ ముద్రలు వేస్తున్నారు. ప్రజల్లో పోరాడే చైతన్యాన్ని అణచివేస్తున్నారు. మతవాద, మితవాద రాజకీయాలతో దేశంలో మతతత్వాన్ని నింపుతున్నారు. దేశ పౌరులుగా నేడు దేశాన్ని పట్టిపీడిస్తున్న మతతత్వ, మతోన్మాద, కార్పొరేట్ రాజకీయాలకు వ్యతిరేకంగా,ప్రపంచాధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న సామ్రాజవాదానికి వ్యతిరేకంగా కలసికట్టుగా ఐక్యంగా పోరాడటమే భగత్ సింగ్ కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, రాజేష్, సాయి, వెంకన్న, మహేష్, నరేష్ పాల్గొన్నారు

# దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజనుడికి సంక్షేమ పథకాలు అందుతాయి: ఐటిడిఏ, పిఓ బి రాహుల్





**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వివిధ వ్యక్తిగత సమస్యలు మరియు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి గిరిజన దర్బార్ లో దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజన కుటుంబాలకు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో గిరిజన దర్బార్ ప్రారంభానికి ముందు సంబంధిత యూనిట్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించిన అనంతరం, వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో వివిధ సమస్యల గురించి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పోడు భూముల సమస్యలు, పోడు భూముల పట్టాల కొరకు, పోడు పట్టాలలో పేర్లు మార్పు కొరకు భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాల కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు మోటార్లు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించు కోవడానికి జీవన భృతి కల్పించుట కొరకు, సోలార్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, వ్యవసాయంనకు నీటి వసతి కల్పించుకోవడానికి బోర్లు తవ్వించుకోవడానికి అనుమతి కొరకు, నూతనంగా ఇసుక సొసైటీలు మరియు మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు, వృద్ధాప్యపు, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్ ఇప్పించుట కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వృత్యంతర శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించడం కొరకు, గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు తో పాటు ఆన్లైన్ చేయించి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతలవారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏడిఎంహెచ్ఓ సైదులు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏవో సున్నం రాంబాబు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, డి టి ఎల్ టి ఆర్ నాగేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సిడిపిఓ జ్యోతి, ఏవో నరేందర్, హెచ్ ఈ ఓ లింగ నాయక్ మరియు వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది వెంకటేశ్వర్, ఝాన్సీ, విజయ్ కుమార్ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ - మోటార్ వాహనాలు వేలం నోటీసు - ఆర్ టి సీ

**నమస్తే భరత్, రాజేంద్ర నగర్, మార్చి 23,** డిపోలో ఉన్న వాహనాలు – ఆర్ టి ఏ రంగారెడ్డి పరిధి లో ప్రకటన ఆర్ టి ఏ రంగారెడ్డి పరిధిలోకి వచ్చే వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించాలని మేము భావిస్తున్నామని వీటి ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సెక్రెటరీ ఆర్టిఏ రంగారెడ్డి జిల్లా వారు తెలిపారు.దీనికి సంబంధించి, ఈ క్రింద పేర్కొన్న వేలం నోటీసులు .ఆర్టీసీ డిపోలో పెద్ద సంఖ్యలో వాహనాలు సుదీర్ఘకాలంగా ఉండటం వల్ల పార్కింగ్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని , కాబట్టి దీని కోసం జాబితాలో పేర్కొన్న వాహనాల రిజిస్టర్డ్ యజమానులు/ స్వాధీనంలో ఉన్న వ్యక్తులు లేదా ఫైనాన్సియర్లు, సంబంధిత అధికారి నుండి 27–03–2026 లోపు లేదా అంతకంటే ముందుగా వాహన విడుదల ఉత్తర్వులను (రిలీజ్ ఆర్డర్ ) పొందవలసిందిగా దీని ద్వారా తెలియజేయడశీ జరుగుతుందని తెలిపారు . అలా చేయని పక్షంలో, జతచేయబడిన జాబితాలోని వాహనాలు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా బహిరంగ వేలంలో విక్రయించబడతాయన్నారు .” ఈ విషయంలో మీ సహకారం మద్దతుకు ఉండాలన్నారు.

# ఇటుక బట్టీలను సిజ్ చేయాలి

**- మణుగూరు ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, అశ్వాపురం తాసిల్దార్ కి తుడుందెబ్బ , ఆదివాసీ సంఘాల వినతి పత్రాలు అందజేత**

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
అశ్వాపురం మండల పరిధిలోని అక్రమ అటవీ కలప ఉపయోగిస్తూ నిర్వహిస్తున్న సుమారు 70 ఇటుక బట్టిలను అటవీ చట్టాల ఉల్లంఘన క్రింద వెంటనే సీజ్ చేయాలని సోమవారం నాడు మణుగూరు అటవీ డివిజనల్ అధికారికి, అశ్వాపురం తాసిల్దార్ కి వినతి పత్రాలు అందజేసిన తుడుం దెబ్బ ఆదివాసీ సంఘాలు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్లేం కోటి, ఆదివాసీ ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర పేర్కొంటూ... ఆశ్వాపురం మండలంలో నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేలల్లో సీతారాంపురం, గొందిగూడెం, తుమ్మల చెరువు , జగ్గారం తదితర గ్రామాల్లో అటవీ హద్దుల పరిధిలో కూడా ఇటుక బట్టిలను నిర్వహిస్తూ న్నారు. పై ఇటుకబట్టిలన్నింటికి అటవీ కలపను అక్రమంగా తరలిస్తున్నందుకు వాటిని సీజ్ సీజ్ చేయాలని అటవీశాఖ డివిజనల్ అధికారిని, అశ్వాపురం తహసిల్దార్ లకు వినతి పత్రాలు అందించారు. స్పందించిన ఎఫ్ డి ఓ అక్రమ కలప రవాణాను నివారిస్తు అటవీ హద్దుల్లో ఉన్న ఇటుక బట్టిలను సీజ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు తాటి మధు, తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుమ్మడి రామ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం తుడుందెబ్బ నాయకులు పాయం సూరయ్య తదితరులు పాల్గొన్నారు.



అటవీ కలపను ఉపయోగిస్తూ ఇటుక బట్టిలను నిర్వహిస్తున్నారు. వీటి వల్ల కోట్లాది రూపాయల అటవీ కలపను తరలిస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ మైనార్టీలకు మోసం చేసింది

తెలంగాణ ముస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో నమ్మించి వంచించిందని. 'ముస్లిం డిక్లరేషన్' హామీలను ఈ బడ్జెట్‌లో తుంగలో తొక్కారు అని కోరుట్ల బి.ఆర్.ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు అన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ (=ఖీ) కోసం 300 కోట్లు ఉంటే, ఈ బడ్జెట్‌లో దాన్ని ?100 కోట్లకు తగ్గించారు. 200 కోట్లు (66%) కోత విధించి ముస్లిం విద్యార్థుల చదువులను ఆపాలని చూస్తున్నారు ధ్వజమెత్తారు అలాగే ముస్లిం మహిళలకు షాదీ ముబారక్ కింద '1 తులం బంగారం' ఇస్తామన్న హామీకి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఇది పేద ముస్లిం ఆడబిడ్డలను మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు. అలాగే బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గానికి 4,000 కిట్స్ ఇస్తే, కాంగ్రెస్ దాన్ని 1,200 కిట్స్కు తగ్గించింది. 70% పేద కుటుంబాలకు పండుగ కానుక దూరం చేశారని ప్రశ్నించారు.స్వయం ఉపాధి



కింద లక్షా 20 వేల మంది యువత లోన్ల కోసం అప్లై చేసుకుంటే, ఒక్కరికైనా సబ్సిడీ ఇచ్చారా? మైనార్టీ బంధు, కుట్టు మిషన్ల పంపిణీ పథకాలను ఎందుకు అటకెక్కించారు? అని అన్నారు.. అలాగేగురుకులాల (ఎవీ=జు×ూ) ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కార్పొరేట్ స్థాయిలో ఉన్న మైనారిటీ స్కూళ్లకు నిధులు ఆపేసి, మెస్ బిల్లులు పెండింగ్‌లో పెట్టి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు అని అన్నారు. గతంలో 204 మైనార్టీ గురుకుల స్కూలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఒక స్కూలు అయిన నిర్మాణం చేశారా అని ప్రశ్నించారు.. కనీసం ఉన్న స్కూల్లో కూడా నిధులు కేటాయించడం లేదని తెలిపారు.. ఈ విధంగా మైనార్టీలను కాకుండా సంపన్న వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు..ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫహీం, 15వ వార్డు కౌన్సిలర్ బాబా, 19వ వార్డు కౌన్సిలర్ ఎండి.మోసిన్, 32వ వార్డు కౌన్సిలర్ వసీం, నాయకులు ఎండి.సనావోద్దీన్, అస్లాం ఖురేషి, వసిక్ రెహ్మాన్, ఆబిద్ ఖాన్, ఇమ్రాన్, అజ్మత్, తైసీర్, నద్దు ల పాల్గొన్నారు

# ఘనంగా భగత్ సింగ్ విగ్రహావిష్కరణ

**విప్లవ వీరుల ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలి**







**నమస్తే భారత్ షాద్ నహార్ మార్చ్23:**భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహావీరులు భగత్ సింగ్,రాజుగురు,సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్‌లో ఘన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో వారు ముఖ్య వక్తలుగా ప్రసంగించారు.వక్తలు తమ ప్రసంగాల్లో భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్‌లు కేవలం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరులు మాత్రమే కాకుండా, సమాజంలో సమానత్వం, శోషణ రహిత వ్యవస్థ కోసం పోరాడిన గొప్ప విప్లవకారులని పేర్కొన్నారు. వారు భారత స్వాతంత్ర్య పోరాటానికి కొత్త దిశను చూపుతూ యువతలో ఆలోచనా స్వేచ్ఛ, ధైర్యం, త్యాగస్ఫూర్తిని నింపారని అన్నారు.భగత్ సింగ్ తన రచనలు, ప్రసంగాల ద్వారా సామాజిక అసమానతలు, కుల వివక్ష, ఆర్థిక దోపిడీపై తీవ్రంగా స్పందించారని, ఆయన కలలుగన్న సమాజం శోషణలేని సమాజమని వక్తలు వివరించారు. నేటి పరిస్థితుల్లో దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, విద్యా రంగంపై తగ్గుతున్న నిధులు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణ, సామాజిక అసమానతలు,ఇవి భగత్ సింగ్ భావజాలానికి విరుద్ధమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వక్తలు ప్రభుత్వాలపై విమర్శలు గుప్పిస్తూ విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రజలకు హక్కులుగా అందాల్సిన సేవలను నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో భగత్ సింగ్ చూపిన మార్గంలోనే యువత పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు మాట్లాడుతూ విద్యారంగాన్ని రక్షించడానికి విద్యార్థి ఉద్యమాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ప్రజా ఉద్యమాల ద్వారానే హక్కులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్ మాట్లాడుతూ భగత్ సింగ్ భావజాలం కేవలం చరిత్ర పాఠాల్లో కాకుండా నేటి సమాజంలో కూడా ఆచరణలో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు, యువజనులు విమర్శనాత్మక ఆలోచనతో సమాజ సమస్యలను అర్థం చేసుకుని పోరాటాలకు నాయకత్వం వహించాలని సూచించారు.కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకటప్ప గారు మాట్లాడుతూ నాడు తెల్ల దొరలకు వ్యతిరేకంగా అమరులు భగత్ సింగ్ రాజు గురు సుఖ్ దేవ్ పోరాడుతూ అతి చిన్న వయసులో ఉరికొయ్యలని ముద్దాడితే నేటి పాలకులు మళ్లీ విదేశీ గుత్త పెట్టుబడిదారులకు దాసోహం అవుతూ ఆర్థిక సంపదను దోచిపెట్టడే కాకుండా దేశ సార్వభౌమత్వాన్ని కూడా అమెరికా లాంటి దేశాలకు తాకట్టు పెట్టుకున్న సందర్భంలో యువత భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు కార్మిక సంఘాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమము జె వి వి కురుమయ్య అధ్యక్షతన జరిగింది కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల విద్యాధికారి శ్రీ టీ మనోహర్ గారు జె వి వి రాష్ట్ర కార్యదర్శి పి వెంకటరమణ గారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ నర్సింలు జేఏసీ నాయకులు జనార్దన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్,టీ జి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, యువసత్తా లక్ష్మణ్ కుమార్, సిఐటియు నాయకులు చంద్రమౌళి, ఐద్వా లక్ష్మి , వివిధ ప్రజా సంఘాలు నాయకులు మహమ్మద్ బాబు కావాలి రాజు అదిల్, చరణ్,బబ్లు, అజయ్ రెడ్డి, చెర్రీ యశ్వంత్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అధిక మొత్తంలో పాల్గొని సభను విజయవంతం చేయడం జరిగింది.

# మున్సిపల్ ఎన్నికలతో బిజెపి-ఎమ్మెల్యే గంగుల బంధం బయటపడింది

**పూల పాన్పులో పెట్టి బిజెపికి మేయర్ గిఫ్ట్ ఇచ్చిన గంగుల**

**కోట్లాది రూపాయలు దండుకొని బిజెపి ఎదుగుదలకు ఎమ్మెల్యే పరోక్ష సహకారం**

**66డివిజన్లలో పోటీచేసిన కాంగ్రెస్ 14, బిఆర్ఎస్ 9సీట్లకే ఎలా పరిమితం అయ్యాయి**

**గెలిచిన, ఓడిన ఎంఐఎం నిత్యం ప్రజాసేవలో తరిస్తుంది**

**ఈద్ మిలాప్ కార్యక్రమంలో ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ వ్యాఖ్యలు**




**కరీంనగర్, మార్చి 23:-**
మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బిజెపికి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు ఉన్న ఫెవికాల్ బంధం బయటపడిందని, రాజకీయ ప్రయోజనాల కోసమే బిజెపికి చెందిన మంత్రితో, లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని, డిలిమిటేషన్ లో డివిజన్ల ను, బిజెపికి అనుకూలంగా చేయించి, మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్లో పూల పాన్పులో పెట్టి బిజెపికి మేయర్ గిఫ్ట్ ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కే దక్కుతుందని, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఎద్దేవా చేశారు. సోమవారం నగరంలోని ఎంఐఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు ముందు మెజార్టీ బిఆర్ఎస్ కార్పొరేటర్లను బిజెపి లోకి పథకం ప్రకారం పంపించి, ఫలితాలు వచ్చాక కోట్లాది రూపాయలను, రేకుర్తి ప్రాంతంలోని ఒక ఫంక్షన్ హాల్ వేదికగా, బిజెపి వద్ద దండుకొని కరీంనగర్ సిటీలో బిజెపి ఎదుగుదలకు, ఎమ్మెల్యే గంగుల పరోక్షంగా సహకారాన్ని అందించారని ఆరోపించారు. 66 డివిజన్ల లో పోటీ చేసిన కాంగ్రెస్ 14స్థానాల్లో, 44మంది కార్పొరేటర్లతో ఉండి, 66స్థానాల్లో పోటీ చేసిన బిఆర్ఎస్ కేవలం 9స్థానాలతో సింగిల్ డిజిట్ కు ఎలా పరితమైందని ప్రశ్నించారు. ఇవన్నీ ముస్లిం సమాజం గమనించాలని కోరారు. ప్రజా తీర్పును శిరసావహించి గెలిచిన, ఓడిన ఎంఐఎం నిత్యం ప్రజల్లో ఉండి, సమస్యల సాధన కోసం అలుపెరుగకుండా పోరాటం చేస్తుందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయడమే లక్ష్యంగా తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించినట్లు తెలిపారు. నగరంలోని కొన్ని డివిజన్లలో పార్టీ బలహీనంగా ఉన్న చోట డివిజన్ కమిటీలను హైకమాండ్ ఆదేశాల మేరకు మార్పులు చేర్పులు చేస్తామన్నారు. 6సంవత్సరాల్లో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి పార్టీని, అందరి సహకారంతో బలోపేతం చేశామన్నారు. కరీంనగర్ లో దారుస్సలామ్ ఏర్పాటు చేసి, ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. త్వరలో జరుగబోయే పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. తమ విజ్ఞప్తి మేరకు పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం డివిజన్లలో ఏర్పాట్లు చేసి, ఈద్గాలలో సైతం సకల ఏర్పాట్లు చేసిన, కాంగ్రెస్ ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్కు, మున్సిపల్ కమిషనర్ కు, పోలీసు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, జాయింట్ సెక్రటరీ హాఫిజ్ యూసుఫ్, ఆతిన, ఇబ్రహీం, కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, నాయకులు అజర్ దబీర్, బాబుజానీ, వాజిద్ అలీఖాన్, తాజుద్దీన్, సాజిద్ సురేశ్, సుధాకర్, సలీం తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ అంకిత్.





**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం మూర్తి (మూర్తి)**
ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.

**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు:**
ఇల్లందు మండలం తిలక్‌నగర్ గ్రామపంచాయతీకి చెందిన ఎట్టి కౌసల్య గత 20 సంవత్సరాలుగా రొంపేడు గ్రామ పరిధిలోని సర్వే నెం. 588/15/2లో ఉన్న 5 ఎకరాలు 07 గుంటల వారసత్వ వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం ప్రకారం పాస్‌బుక్ కోసం రెండు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, తన పేరు రెవెన్యూ రికార్డులో నమోదు కాలేదని, ఎలాంటి ఉత్తర్వులు అందలేదని పేర్కొంటూ పాస్‌బుక్ మంజూరు చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్, తగు చర్యల కోసం ధరణి ఆపరేటర్‌కు ఎండార్స్ చేశారు.
దుమ్ముగూడెం మండలం బండారుగూడెం గ్రామానికి చెందిన కాటిబోయిన సూర్యకుమారి తమ కుటుంబం నిరుపేదదని, తమ కుమార్తె ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించినప్పటికీ, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయడంలో అవగాహన లోపంతో అవకాశం కోల్పోయినట్లు తెలిపారు. తమ కుమార్తెకు సైనిక్ స్కూల్‌లో ప్రవేశం కల్పించాలని కోరగా, దరఖాస్తును పరిశీలించి తగు చర్యల కోసం సంబంధిత డి–సెక్షన్‌కు ఎండార్స్ చేశారు.ఇల్లందు మండలం రొంపేడు గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి (ఎం.ఏ., బి.ఎడ్) పూర్తి చేసినప్పటికీ ఉద్యోగం లభించలేదని, తగిన ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. గుండాల మండలం కాచనపల్లి గ్రామానికి చెందిన ఏడుగురు రైతులు బోరు మరియు విద్యుత్ సౌకర్యం కల్పించాలని దరఖాస్తు చేయగా, దానిని పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఐటీడీఏ పీవోకు ఎండార్స్ చేశారు. మణుగూరు మండలం కొత్త మల్లేపల్లి గ్రామానికి చెందిన మామిడి నాగేశ్వరరావు సింగరేణి ఓపెన్‌కాస్ట్ సేకరణలో ఇల్లు కోల్పోయినట్లు తెలిపారు. ల్యాండ్ లూజర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఎస్.ఈ.ఎస్ (ూజూ) నెంబర్ తప్పుగా నమోదైనట్లు పేర్కొంటూ దానిని సరిచేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్, తగు చర్యల కోసం భద్రాచలం సబ్ కలెక్టర్‌కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవములను అధికారులు సక్రమంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ అంకిత్



**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)** శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవమునకు వివిధ సెక్టార్లలో విధులు నిర్వహించే అధికారులు 26వ తేదీ ఉదయం 09 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేసి తమ వీధులకు నియమించిన సిబ్బందిని వారికి అప్పగించిన పనులను సక్రమంగా నిర్వహించేలా చూసుకోవాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం నాడు భద్రాచలం లోని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవము జరుగు మిథిలా స్టేడియంలో వివిధ సెక్టార్ల విధులు కేటాయించబడిన లైజన్ ఆఫీసర్లు, సెక్టోరియల్ ఆఫీసర్లు వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టార్లలో డ్యూటీలు కేటాయించబడిన అధికారులు 26వ తేదీ ఉదయం 9 గంటల వరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేసి మీకు కేటాయించబడిన సెక్టార్లను పరిశీలించుకొని మీయొక్క సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా భక్తులు మరియు వీఐపీలు, వీవీఐపీలకు బసచేసే గెస్ట్ హౌస్ లకు నియమించబడ్డ సెక్టరల్ ఆఫీసర్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సక్రమంగా ఉన్నది లేనిది ముందుగానే చూసుకొవాలని, కళ్యాణం మరియు పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే ప్రముఖులతో పాటు భక్తులు కూర్చునే విధంగా చూడాలని, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లను, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు పోలీస్ సహకారం తప్పనిసరిగా తీసుకోవాలని, ఎవరైనా భక్తులు అస్వస్థతకు గురి అయితే వెంటనే దగ్గరలో ఉన్న వైద్య శిబిరానికి తరలించి వైద్య చికిత్సలు చేయించాలని అన్నారు. వీఐపీలు వివిఐపీల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా ఏమైనా గొడవలకు దిగితే పోలీస్ సహకారం తీసుకొని గొడవలు కాకుండా చూడాలని, దేవుని దగ్గర అందరం సమానమే అని వారికి నచ్చ చెప్పాలని అన్నారు. ఏమైనా సమస్య ఉంటే వెంటనే వాకిటాకిల ద్వారా కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని అన్నారు. ముఖ్యంగా 27వ తేదీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు,28 వ తారీకు పట్టాభిషేకం కార్యక్రమంకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు అందజేయడానికి వస్తున్నందున, కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా అధికారులు కృషి చేయాలని, లైజన్ ఆఫీసర్ల పర్యవేక్షణ చాలా పగడ్బందీగా ఉండాలని, సెక్టరల్ అధికారులు మీ సిబ్బందిని అప్రమత్తం చేసి భక్తులకు సహాయ సహకారాలు అందించే విధంగా చూడాలని తెలుపుతూ, శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న సిబ్బందికి సబ్ కలెక్టర్ కార్యాలయంలో భోజన వసతి సౌకర్యాలు కల్పించామని అన్నారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి: దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్



**నమస్తే భారత్ భద్రాది కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
ఈనెల 27న జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 28న నిర్వహించనున్న మహా పట్టాభిషేకం కార్యక్రమాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అత్యంత ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా స్థాయి అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతోందని, ఇందులో భాగంగా ఈనెల 27వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.భూమి పూజ కార్యక్రమానికి సంబంధించిన శిలాఫలకం ఏర్పాట్లు ఈనెల 25వ తేదీ నాటికి పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భూమి పూజ, శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమాలకు ప్రత్యేక పాసులు జారీ చేసి, రద్దీ తగ్గించే విధంగా పరిమిత సంఖ్యలోనే వ్యక్తులను అనుమతించాలని ఆదేశించారు.దేవాలయ స్థానాచారులతో చర్చించి శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిమిషా-నిమిషం ప్రణాళిక రూపొందించాలని, ముఖ్యమంత్రి దైవ దర్శనం అనంతరం భూమి పూజ కార్యక్రమం పూర్తి చేసి, తదనంతరం మిథిలా స్టేడియంలో జరిగే కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అన్నారు. మిథిలా స్టేడియంలో పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, వివిఐపీలు, వీఐపీలు పాల్గొనే అవకాశం ఉన్నందున ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని, వారికి ప్రత్యేక లైజనింగ్ అధికారులను నియమించాలని సూచించారు. కళ్యాణ అనంతరం ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులకు లంచ్ ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమం ముగిసిన తర్వాత పాత్రికేయుల సమావేశం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా సిద్ధం చేయాలని తెలిపారు. ప్రతి సంవత్సరం కళ్యాణం అనంతరం తలంబ్రాలు కోసం భక్తులు కల్యాణ మండపంపైకి రావడానికి ప్రయత్నించే పరిస్థితులు ఉండటం గమనించి, ఈసారి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భూముల వివరాలు, దేవస్థానంలో ఉన్న సమస్యలు, భద్రాచలం పట్టణానికి సంబంధించిన కీలక అంశాలపై పూర్తి సమగ్ర సమాచారాన్ని సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూలి , శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం, ఆలయ అభివృద్ధి పనుల భూమి పూజ కార్యక్రమాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడే కార్యక్రమాలు కావున అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అన్ని అంశాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.మిథిలా స్టేడియం మరియు ఆలయ పరిసర ప్రాంతాల్లో జనసమ్మర్ధాన్ని దృష్టిలో ఉంచుకుని బారికేడింగ్, క్యూలైన్లు, ప్రత్యేక ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేస్తున్నామని, పోలీసు శాఖతో సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నామని వివరించారు. వివిఐపీలు, వీఐపీలకు అవసరమైన సౌకర్యాలు సమకూర్చేందుకు ప్రత్యేక బృందాలను నియమిస్తున్నామని తెలిపారు.సంబంధిత శాఖలన్నీ తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, కార్యక్రమాలన్నింటినీ సమయానికి పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేసి, శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఓ సంజీవరావు, దేవస్థాన ఈ ఈ రవీందర్, తాసిల్దార్ వెంకటరమణ,పంచాయతీ శ్రీనివాసరావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మపల్లి లో ఘనంగా అభయాంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలు

**పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు**



**నమస్తే భారత్, రాజేంద్రనగర్, మార్చి 23,** మండల పరిధిలోని అమ్మపల్లి దేవాలయ ప్రాంగణంలో గల అభయాంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆలయ ధర్మకర్త, భాజపా రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని నర్కుడ గ్రామ పంచాయతీ అమ్మపల్లి సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో గల అభయాంజనేయ స్వామి నాలుగో వార్షికోత్సవ వేడుకలు సోమవారం భక్తుల కోలాహలం మధ్య ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆలయ ధర్మకర్త బుక్క వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా అభయాంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వేలాది మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని తెలిపారు. సోమవారం జరిగిన వార్షికోత్సవ వేడుకలు పరాభవ నామ సంవత్సర పంచమి ఉదయం గణపతి హోమం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాభిషేకము, అలంకరణ, పూజ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తుల కోలాహలం మధ్య ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పూజా కార్యక్రమంలో అనేక రామ అనేకమంది రామభక్తులు పాల్గొన్నారు. ఆంజనేయస్వామి భక్త బృందం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా ప్రసాదాలు స్వీకరించారని తెలిపారు.

# టేకులపల్లి వారం సంత వేలంలో సరికొత్త రికార్డు:రూ.13.50 లక్షలు





**నమస్తేభారత్:టేకులపల్లి,మార్చి 23**
టేకులపల్లి మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే ప్రసిద్ధ వారం సంత వేలం పాట ఈ ఏడాది భారీ ధర పలికింది.సోమవారం గోల్య తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ బహిరంగ వేలంలో టేకులపల్లి మరియు గోల్య తండా ఉమ్మడి గ్రామపంచాయతీల సంత నిర్వహణ హక్కులను రూ.13,50,000/-(పదమూడు లక్షల యాభై వేల రూపాయలకు) మూడ్ వాసు దక్కించుకున్నారు.గత ఏడాది ఈ వేలం రూ.11.60 లక్షలు పలకగా,ఈసారి సుమారు రూ.1.90లక్షల అదనపు ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరింది.మండల పంచాయితీ అధికారి(ఎంపీ ఓ)జక్కుల గణేష్ గాంధీ,టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్,మరియు గోల్య తండా సర్పంచ్ లకావత్ నాకా నాయక్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,వేలం పాట నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా నగదు చెల్లించి సంత నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని విజేతకు సూచించారు.వేలం పాటలో ఆదాయం పెరగడం మండల ఆర్థిక పురోభివృద్ధికి సూచిక అని సర్పంచులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శోభన్,ప్రశాంత్,వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భార్యను హతమార్చిన భర్త

**- బైక్‌పై శవాన్ని తీసుకెళ్లి పొలాల్లో పడేసిన భర్త!**
**- హత్య వివరాలు మీడియాకు వెల్లడించిన షాద్ నగర్ ఏసీపీ నారాయణ.**




**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 23:**
ఇతరులతో చనువుగా ఉంటోందని భార్యను అత్యంత కిరాతకంగా చంపిన ఘటన షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాన్ని బైక్‌పై తరలించి పొలాల్లో పడేసిన నిందితుడిని పోలీసులు గంటల వ్యవధిలోనే అరెస్టు చేశారు. హత్య కు సంబంధించిన పూర్తి వివరాలు సోమవారం షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఏసిపి లక్ష్మీనారాయణ మీడియాకు వివరించారు. పోలీసులు తెలిపిన ప్రకారం ?ఘటన వివరాల్లోకి వెళ్తే.. ?మహబూబ్‌నగర్ జిల్లా వీరన్నపేటకు చెందిన పానుగంటి నర్సింలు (31), అదే ప్రాంతానికి చెందిన శోభ అలియాస్ శోభారాణి (33)ని నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి మూడేళ్ల కుమార్తె మమత ఉంది. శోభకు అంతకుముందే వివాహమై ఒక కుమారుడు ఉన్నాడు. కొంతకాలం సజావుగా సాగిన వీరి సంసారంలో నర్సింలు మద్యానికి బానిస కావడంతో గొడవలు మొదలయ్యాయి. వేధింపులు భరించలేక శోభ తన కుమార్తెతో కలిసి రంగారెడ్డిగూడెంలోని తన తల్లి వద్ద నివసిస్తోంది. భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న నర్సింలు, ఎలాగైనా ఆమెను అంతమొందించాలని పథకం వేశాడు.?మాయమాటలతో పిలిపించి.. ?ఈ నెల 21న నీ కొడుక్కి సైకిల్ ఇప్పిస్తాను, మహబూబ్‌నగర్‌కు రా అని నర్సింలు శోభను నమ్మించి పిలిపించాడు. ఆమె తన కుమార్తెతో కలిసి రాగా, తన గదికి తీసుకెళ్లి మద్యం సేవించాడు. అక్కడ మళ్లీ గొడవ జరగడంతో, ముందే సిద్ధం చేసుకున్న గ్రానైట్ రాయితో ఆమె తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. ??హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా రక్తపు మరకలను శుభ్రం చేశాడు. అర్ధరాత్రి సమయంలో శోభ మృతదేహాన్ని మూటకట్టి, బైక్ పెట్రోల్ ట్యాంక్‌పై పెట్టుకున్నాడు. దానిపైనే తన మూడేళ్ల కుమార్తెను కూర్చోబెట్టుకుని, రంగారెడ్డిగూడెం శివారులోని ఓ పొలం గట్టున పడేసి పరారయ్యాడు. మరుసటి రోజు ఉదయం స్థానికుల సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలను గమనించి, సోమవారం ఉదయం లింగంపల్లిలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. వారి విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. అతని వద్ద నుంచి ఒక సెల్ ఫోన్, హత్యకు వాడిన రాయి, రక్తపు మరకలున్న దుస్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ మీడియా కు వివరించారు.నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్ కె. సీతారాం, ఎస్ఐలు సుశీల, శ్రీకాంత్, రాజేశ్వర్, శివరెడ్డిలను ఫ్యూచర్ సిటీ కమిషనర్, షాద్‌నగర్ డీసీపీ అభినందించారు.

# భగత్ సింగ్,రాజగురు,సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతి--టేకులపల్లిలో పి వై ఎల్ ఆధ్వర్యంలో ఘన నివాళులు మరియు కాగడాల ప్రదర్శన







**నమస్తేభారత్:టేకులపల్లి,మార్చి 23**
భారత స్వాతంత్ర్య సంగ్రామంలో విప్లవ కెరటాలుగా ఎగిసిపడి,దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులు భగత్ సింగ్,రాజగురు,సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా టేకులపల్లి మండల కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్) ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.సోమవారం సాయంత్రం టేకులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం సెంటర్ నుండి బోడు రోడ్డు కూడలి వరకు యువత భారీ ఎత్తున కాగడాల ప్రదర్శన నిర్వహించారు.బోడు రోడ్డు కూడలిలో పి వై ఎల్ మండల అధ్యక్షుడు కోడం రవి అధ్యక్షతన జరిగిన సభలో,పి వై ఎల్ మండల కార్యదర్శి తోటకూరి సతీష్,మరియు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ ప్రసంగిస్తూ అమరవీరుల త్యాగాలను కొనియాడారు.కేవలం 23 ఏళ్ల ప్రాయంలోనే దేశం కోసం ఉరికొయ్యను ముద్దాడిన భగత్ సింగ్,రాజగురు, సుఖ్‌దేవ్‌లు నేటి యువతకు దిశానిర్దేశం చేసే ధ్రువతారలు.తెల్లదొరల పాలన నుండి విముక్తి పొంది,పేదరికం మరియు దోపిడీ లేని సమసమాజం రావాలన్నది వారి కల.ఆ ఆశయ సాధనలో యువత ముందుకు సాగాలి.విదేశీ సంస్కృతి మరియు సామ్రాజ్యవాద పోకడల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని,దేశ ప్రయోజనాల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను వారు తీవ్రంగా ఖండించారు.యుద్ధాల వల్ల గ్యాస్,పెట్రోల్,డీజిల్ మరియు నిత్యావసర వస్తువుల ధరలు పేద,మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.యుద్ధ నివారణ చర్యలలో భారత ప్రధాని మరియు ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రదర్శించాలని,యుద్ధాలను అడ్డుకోవడంలో చొరవ చూపాలని డిమాండ్ చేశారు.భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన విప్లవ వీరులు భగత్ సింగ్,రాజగురు,సుఖ్‌దేవ్‌లను 1931 మార్చి 23న బ్రిటిష్ ప్రభుత్వం లాహోర్ జైలులో ఉరితీసింది.వారు చిరునవ్వుతో ఉరికొయ్యను ముద్దాడి,దేశభక్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.వారి బలిదానమే నేటి యువతకు స్ఫూర్తిదాయకం.ఈ కార్యక్రమంలో ఎట్టి ప్రశాంత్,మేకల వినోద్,చిరంజీవి, మహేష్,క్రాంతి కుమార్,విరాట్ మరియు ఇతర యువజన సంఘం నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# లచ్చ నాయక్ చిత్రపటానికి మంత్రి సీతక్క,డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ నివాళి

**హుస్సేన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన సీతక్క, ఉమా మురళీ నాయక్.**
**లచ్చ నాయక్ మృతి పట్ల జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధుల సంతాపం**



**నమస్తే.భారత్ :-మహబూబాబాద్** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ పితృవియోగం పట్ల జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంతాపం వ్యక్తమవుతోంది. ఆయన తండ్రి జాటోత్ లచ్చ నాయక్ ఇటీవల కన్నుమూయడంతో గూడూరు మండలం ముచ్చర్ల గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో సోమవారం ముచ్చర్లకు చేరుకున్న రాష్ట్ర మంత్రి సీతక్క, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్ లచ్చ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.హుస్సేన్ నాయక్ కుటుంబ సభ్యులను మంత్రి సీతక్క, ఉమా మురళీ నాయక్ పరామర్శించి వారిని ఓదార్చారు. తండ్రిని కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఈ క్లిష్ట సమయంలో కుటుంబం అంతా ధైర్యంగా ఉండాలని వారు కోరారు. ఒక ఆత్మీయ నాయకుడి ద జరిగిన ఈ నష్టం తమను కలిచివేసిందని పేర్కొంటూ తమ సానుభూతిని తెలిపారు.ఈ పరామర్శలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్ చెర్మన్, వ్యాప్తంగా ఉన్న కార్పొరేటర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు మరియు వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి లచ్చ నాయక్.సేవలను. స్మరించుకున్నారు. గ్రామానికి వచ్చిన ప్రతి ఒక్కరూ హుస్సేన్ నాయక్ పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకుంటూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఐపీఎల్‌లో దిక్కులేక.. పీఎస్ఎల్‌కు



ఒకప్పుడు ప్రపంచ క్రికెట్‌ను ఏలిన ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ స్టీవ్ స్మిత్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఐపీఎల్ 2026 వేలంలో ఏ జట్టూ తనను కొనుగోలు చేయకపోవడంతో చివరకు ప్రాణాలకు తెగించి మరీ పాకిస్థాన్ సూపర్ లీగ్(పీఎస్ఎల్) ఆడేందుకు స్టీవ్ స్మిత్ లాహోర్ చేరుకున్నాడు. ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల ముప్పు పొంచి ఉన్నప్పటికీ.. వేరే ఆప్షన్ లేక స్టీవ్ స్మిత్ ఈ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశమైంది.పాకిస్థాన్ చేరుకున్న స్టీవ్ స్మిత్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) అత్యున్నత స్థాయి భద్రతను కల్పించింది. లాహోర్ విమానాశ్రయం నుంచి బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, భారీ భద్రతా వలయం మధ్య స్మిత్ హోటల్‌కు చేరుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.వార్నింగ్ ఇచ్చిన ఉగ్ర ముఠా.. పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో పాల్గొనే విదేశీ ప్లేయర్లను లక్ష్యంగా చేసుకుంటామని 'జమాత్-ఉల్-అహ్రార్' అనే ఉగ్రవాద సంస్థ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. "స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్, డారిల్ మిచెల్ వంటి ప్లేయర్లు వెంటనే టోర్నీ నుంచి తప్పుకోవాలి.

## ఆరో గేర్‌లో బాదుతాడు.. కానీ ఐస్‌క్రీం వద్దే ఆగిపోతాడు

ఐపీఎల్ 2026 సీజన్ కౌంట్‌డౌన్ కొనసాగుతున్న వేళ ప్రస్తుతం అందరి దృష్టి భారత యువ సెన్సేషన్, 15 ఏళ్ల యువ కెరటం వైభవ్ సూర్యవంశీపైనే ఉంది. మార్చి 28 నుంచి ఐపీఎల్ ప్రారంభం కానున్న తరుణంలో ఈ యువ ఆటగాడిపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో తన మెరుపు బ్యాటింగ్‌తో క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన ఈ యువ ఆటగాడి గురించి ఆర్సీబీ ఆటగాడు జితేష్ శర్మ చేసిన కామెంట్స్ ఇప్పుడు కొత్త చర్చకు దారితీశాయి.ప్రపంచాన్ని ఏలుతాడు.. కానీ ప్రొఫెషనల్ కాలేడు గతేడాది ఏసీసీ మెన్స్ రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో ఇండియా-ఏ జట్టుకు కెప్టెన్‌గా జితేష్ శర్మ వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వైభవ్ సూర్యవంశీ ప్రవర్తనపై జితేష్ శర్మ షాకింగ్ కామెంట్స్ చేశాడు. "వైభవ్ సూర్యవంశీ ప్రపంచ క్రికెట్‌ను ఏలే సత్తా ఉన్నా ఆటగాడు. వైభవ్ బ్యాటింగ్‌లో ఆరో గేర్ ఉంటుంది. కానీ అతను ప్రొఫెషనల్ కాదు. మేము అతడిని క్రమశిక్షణ గల ఆటగాడిగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాం. కానీ వైభవ్ పూర్తిగా మారతాడని నేను అనుకోవడం లేదు" అని జితేష్ శర్మ పేర్కొన్నాడు. స్టేడియంలో వైభవ్ సూర్యవంశీ అద్భుతంగా ఆడతాడని.. అయితే స్టేడియం బయట అతడి ప్రవర్తన ప్రొఫెషనల్ ఆటగాడిగా ఉండదని జితేష్ శర్మ అభిప్రాయపడ్డాడు. వైభవ్ రాత్రిపూట ఐస్‌క్రీమ్ తినకుండా ఉండాలని కూడా నేను సలహా ఇవ్వాల్సి వస్తోందని జితేష్ నవ్వుతూనే తన ఆందోళనను వ్యక్తం చేశాడు.ఆకాశానికెత్తిన ఏబీ డివిలియర్స్‌జితేష్ శర్మ చేసిన కామెంట్లకు విరుద్ధంగా దక్షిణాఫ్రికా స్టార్ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ భారత యువ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై ప్రశంసల వర్షం కురిపించడం విశేషం. అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్లో వైభవ్ ఇన్నింగ్స్‌ను గుర్తు చేస్తూ.. ఇంత చిన్న



వయస్సులోనే అంతటి పరిణతి చూపించడం అసాధారణమని డివిలియర్స్ కొనియాడారు. వైభవ్ సూర్యవంశీ చాలా ప్రొఫెషనల్ అని ఏబీడీ కితాబిచ్చారు. గత సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతూ కేవలం 35 బంతుల్లోనే శతకం బాది చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ.. ఈసారి కూడా భారీ అంచనాల మధ్య బరిలోకి దిగుతున్నాడు. ఇప్పుడు ఐపీఎల్ బౌలర్లు వైభవ్ బలహీనతలపై దృష్టి పెట్టారు. కేవలం ఓ సంచలనంగా మిగిలిపోతాడా లేదా
సుదీర్ఘకాలం క్రికెట్‌ను ఏలుతాడా
అనేది ఈ సీజన్ తేల్చనుంది.

## ప్రాణాలతో ఉండాలంటే ఐపీఎల్ ఆడుకోండి..



పాకిస్థాన్ సూపర్ లీగ్ 11వ సీజన్ ప్రారంభానికి ముందే తీవ్ర భద్రతా ఆందోళనల్లో చిక్కుకుంది. మార్చి 26 నుంచి ప్రారంభం కావాల్సిన ఈ టోర్నీపై ఉగ్రవాద నీడలు కమ్ముకున్నాయి. ఇప్పటికే దేశంలో చమురు సంక్షోభం, విదేశీ ఆటగాళ్ల గైర్హాజరీతో ఇబ్బంది పడుతున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు ఉగ్రవాద ముఠ హెచ్చరికలు ఇప్పుడు పెద్ద తలనొప్పిగా మారాయి.విదేశీ ఆటగాళ్లే లక్ష్యంగా హెచ్చరికలుతెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్(టీటీపీ) అనుబంధ సంస్థ 'జమాత్-ఉల్-అహ్రార్' తాజాగా ఓ ప్రకటనను విడుదల చేసింది. లాహోర్, కరాచీ నగరాల్లో జరగబోయే పీఎస్ఎల్ మ్యాచ్‌ల నుంచి విదేశీ ఆటగాళ్లు వెంటనే తప్పుకోవాలని.. లేదంటే ప్రమాదం తప్పదంటూ హెచ్చరికలు జారీ చేసింది. పాకిస్థాన్‌లో ప్రస్తుత పరిస్థితులు చాలా ప్రమాదకరంగా ఉన్నాయని.. అంతర్జాతీయ ప్లేయర్ల భద్రతకు తాము గ్యారెంటీ ఇవ్వలేమని ఆ సంస్థ పేర్కొంది. దేశంలోని ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ వంటి ప్రాంతాల్లో హింస, సైనిక చర్యల వల్ల ప్రజలు అల్లాడుతుంటే.. ఇక్కడ క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించడం గాయాలపై కారం చల్లడమేనని ఉగ్రవాద సంస్థ పేర్కొంది. పీసీబీ సంచలన నిర్ణయంఈ బెదిరింపుల నేపథ్యంలో పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఇప్పటికే కీలక నిర్ణయాలను ప్రకటించారు. గతంలో ఆరు నగరాల్లో జరిగిన మ్యాచ్‌లను ఇప్పుడు కేవలం లాహోర్, కరాచీ నగరాలకే పరిమితం చేశారు. ఉగ్రవాదులు ప్రేక్షకుల ముసుగులో వచ్చి ఆత్మాహుతి దాడులకు పాల్పడే అవకాశం ఉండటంతో స్టేడియాల్లోకి ప్రేక్షకులను అనుమతించకూడదని నిర్ణయించారు. భారీ జన సమూహాలను నివారించేందుకు గానూ ప్రారంభ వేడుకను కూడా రద్దు చేశారు.
ఐపీఎల్ ఎఫెక్ట్.. విదేశీ స్టార్ల దూరంఒ వైపు ఉగ్రవాద ముప్పు.. మరోవైపు ఐపీఎల్ షెడ్యూల్ నేపథ్యం చాలా మంది విదేశీ స్టార్ ప్లేయర్లు పీఎస్ఎల్ కంటే ఐపీఎల్‌కే ప్రాధాన్యత ఇస్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా మరికొందరు ఆటగాళ్లు టోర్నీ నుంచి తప్పుకోవాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్ అనేది కేవలం ఓ క్రీడా టోర్నీగా కాకుండా.. భద్రత, ఆర్థిక ఒత్తిడి, ప్రాంతీయ ఉద్రిక్తతల మధ్య ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఓ వివాదాస్పద ఈవెంట్‌గా మారింది. ఈ పరిస్థితుల్లో టోర్నీని విజయవంతంగా పూర్తి సవాల్‌గా మారింది.

## 15 నగరాల్లో ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ లు-తెలంగాణలో..

క్రికెట్ అభిమానుల్ని ఉర్రూతలూగించేందుకు మరో ఐపీఎల్ సీజన్ సిద్ధమైంది. ఈ నెల 28న సీజన్ ప్రారంభం కాబోతోంది. ఇందులో భాగంగా తొలి దశలో 20 మ్యాచ్ లకు బీసీసీఐ ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. ఈ మ్యాచ్ లు ముగిసేలోపు రెండో దశ షెడ్యూల్ కూడా విడుదల కానుంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో మ్యాచ్ ల వేదికల్ని ఖరారు చేయడంలో పలు సమీకరణాలు తప్పడం లేదు. మరోవైపు దేశవ్యాప్తంగా ఐపీఎల్ ఫీవర్ వచ్చేలా ఫ్యాన్ పార్కులూ సిద్ధమవుతున్నాయి.ఐపీఎల్ లు మ్యాచ్ లు జరిగే సమయంలో వాటికి ఆతిధ్య మిస్తున్న నగరాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ క్రికెట్ ఫీవర్ కొనసాగించేందుకు వీలుగా బీసీసీఐ ఫ్యాన్ పార్కులు ఏర్పాటు చేస్తుంది. ప్రతి ఫ్యాన్ పార్క్‌లో ప్రత్యక్ష మ్యాచ్ ప్రసారాలతో పాటు, సంగీతం, వినోదం, ఫుడ్ కోర్టులు, పిల్లల ఆట స్థలాలు, వర్చువల్ బ్యాటింగ్ అనుభవాలు, బౌలింగ్ నెట్లు, ఫేస్ పెయింటింగ్, చీర్-ఓ-మీటర్లు, 360డీ ఫోటో బూత్‌ల వంటి అభిమానులను ఆకట్టుకునే ఇంటరాక్టివ్ కార్యక్రమాలతో సహా అనేక ఆసక్తికరమైన ఆన్-గ్రౌండ్ కార్యకలాపాలు ఉంటాయి.



ఎంపిక చేసిన నగరాల్లో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసి అక్కడ ఫ్యాన్స్ భారీగా తరలివచ్చి మ్యాచ్ లు చూసేందుకు ఏర్పాట్లు చేస్తుంది. ఈసారి కూడా ఐపీఎల్ తొలి దశ మ్యాచ్ ల కోసం 15 నగరాలను ఈ ఫ్యాన్ పార్కుల ఏర్పాటు కోసం బీసీసీఐ ఎంపిక చేసింది.ఈ ఫ్యాన్ పార్కుల్ని మూడు వీకెండ్స్ లో ఏర్పాటు చేస్తున్నారు. తొలి వీకెండ్ మార్చి 28, 29 తేదీల్లో, అలాగే రెండో వీకెండ్ ఏప్రిల్ 4, 5 తేదీల్లో, మూడో వీకెండ్ ఏప్రిల్ 11, 12 తేదీల్లో వస్తున్నాయి. వీటిలో తొలి వీకెండ్ లో అంటే మార్చి 28, 29 తేదీల్లో రోహ్ టక్, భోపాల్, నాగ్ పూర్, తుమకూరు, కృష్ణానగర్ లో ఏర్పాటు చేస్తున్నారు.

## ముంబాయి ఇండియన్స్ కెప్టెన్సీ నుంచి హార్దిక్ ఔట్, కొత్త కెప్టెన్ ఫిక్స్

ఖూా 2026 మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ సమయంలో అన్ని జట్లకు కెప్టెన్లు ఖరారు అయ్యారు. ముంబాయి ఇండియన్స్ లో మాత్రం కొత్త వివాదం మొదలైంది. టీం కెప్టెన్ మార్పు పైన కొత్త డిమాండ్లు తెర మీదకు వస్తున్నాయి. మాజీ క్రికెటర్లు రంగంలోకి దిగుతున్నారు. తమ మద్దతు ఎవరికో స్పష్టం చేస్తున్నారు. దీంతో.. ఐపీఎల్ ప్రారంభం వేళ ఈ వివాదం జట్టుకు సమస్య గా మారుతోంది. ఇద్దరు కీలక ప్లేయర్ల కు మద్దతుగా ఎవరి వాదనలు వారు వినిపిస్తున్నారు. దీంతో.. ఫైనల్ నిర్ణయం ఏంటనేది ఉత్కంఠ పెంచు తోంది. ఐపీఎల్ 2026 ప్రారంభం వేళ ముం బాయి ఇండియన్స్ కెప్టెన్సీ వివాదం మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. 2024 ఐపీఎల్ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ నుంచి ట్రేడ్ ద్వారా హార్దిక్ ముంబాయి ఇండియన్స్ కు వచ్చాడు. దీంతో, అప్పటి వరకు కెప్టెన్‌గా ఉన్న రోహిత్ శర్మను కాదని హార్దిక్‌కు జట్టు పగ్గాలు అప్పగించారు.



అది తీవ్ర చర్చనీయాంశం అయింది. నాటి నుంచి నేటి వరకు ఆ వివాదం సద్దుమణగలేదు. ఈ నేపథ్యంలో బీసీసీఐ మాజీ సెలక్టర్, టీమిండియా మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. 'దేశానికి రెండు ప్రపంచ కప్‌లు అందించిన కెప్టెన్లు రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ ఉన్న జట్టుకు హార్దిక్ పాండ్యను కెప్టెన్ చేయడం విచిత్రంగా ఉందని వ్యాఖ్యానించారు. టీం మేనేజ్‌మెంట్, ఆటగాళ్లు కలిసి భవిష్యత్‌పై స్పష్ట మైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ కెప్టెన్సీ వివాదం సద్దుమణిగిందని అను కోవడానికి లేదని ..అయితే హార్దిక్ తన పదవి నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాలని వ్యాఖ్యానించారు.పాండ్యా తప్పుకోవాలి.. సూర్యకు ఛాన్స్ ఇవ్వాలి'నాకు కెప్టెన్సీ వద్దు.. సూర్యనే ఎంఐకి నాయకత్వం వహించాలి' అని స్వయంగా అతడే చెప్పాలి. అప్పుడే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయి' అని క్రిస్ శ్రీకాంత్ అభిప్రాయపడ్డాడు. రోహిత్ శర్మ నాయకత్వంలో 2020లో ముంబై ఇండియన్స్ టైటిల్ గెలిచింది. ఆ తర్వాత జట్టుకు ట్రోఫీ అందలేదు. 2024లో గుజరాత్ టైటాన్స్ నుంచి హైప్రొఫైల్ ట్రేడ్ ద్వారా ఎంఐకు వచ్చిన హార్దిక్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఆ నిర్ణయం అభిమానుల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఆ సీజన్‌లో జట్టు తుది స్థానంలో నిలవడం విమర్శలకు తావిచ్చింది.

## 1970ల నాటి చీకటి రోజులు మళ్లీ: సంచలన హెచ్చరిక



ప్రపంచం ప్రస్తుతం ఒక భయంకరమైన 'ఇంధన సునామీ' అంచున నిలబడి ఉంది. మధ్యప్రాచ్యంలో రగులుతున్న యుద్ధ జ్వాలలు కేవలం భౌగోళిక సరిహద్దులకే పరిమితం కాకుండా, ప్రతి సామాన్యుడి వంటగదిని, వాహనాన్ని, విద్యుత్ దీపాన్ని తాకనున్నాయి.ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రాలో జరిగిన నేషనల్ ప్రెస్ క్లబ్ సమావేశంలో అంతర్జాతీయ ఇంధన సంస్థ (×జూూ) కార్యనిర్వాహక సంచాలకులు ఫతిహ్ బిరోల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రపంచ దేశాలను వణికించేలా ఉన్నాయి. ఈ సంక్షోభం నుంచి "ఏ దేశమూ తప్పించుకోలేదు" అని ఆయన చేసిన హెచ్చరిక రాబోయే గడ్డుకాలానికి సంకేతంగా కనిపిస్తోంది.మూడు సంక్షోభాల కలయిక: చరిత్రలో అపూర్వం
బిరోల్ విశ్లేషణ ప్రకారం.. ప్రస్తుత పరిస్థితి గతంలో మనం చూసిన సంక్షోభాల కంటే భిన్నమైనది మరియు అత్యంత ప్రమాదకరమైనది. 1970ల నాటి చమురు షాక్‌లు, 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత వచ్చిన గ్యాస్ క్రాష్.. ఇవన్నీ విడివిడిగా సంభవించాయి. కానీ ఇప్పుడు "రెండు చమురు సంక్షోభాలు, ఒక గ్యాస్ క్రాష్" ఒకేసారి కలగలిసి ప్రపంచాన్ని చుట్టుముట్టాయి. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక "పెద్ద, పెద్ద ముప్పు" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## కొంపలు అంటుకున్నాయ్: 4 నెలల కనిష్టానికి బంగారం ధరలు

దేశ మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ బంగారం, వెండి ధరలు భారీగా పడిపోయాయి. తాజా ట్రేడింగ్‌లో ఎంసీఎక్స్ లో వెండి మే ఫ్యూచర్స్ డెలివరీ కిలో రూ. 13,606 తగ్గింది. ఏకంగా ఆరు శాతం మేర పతనమైంది. ప్రస్తుతం రూ. 2,13,166 కు చేరింది. ఏప్రిల్ డెలివరీ బంగారం ఫ్యూచర్స్ 10 గ్రాములకు రూ. 7,115 తగ్గి రూ. 1,37,377 వద్ద ట్రేడ్ అయ్యింది. దాదాపు నాలుగు నెలల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. అటు అంతర్జాతీయ మార్కెట్ లో కూడా సోమవారం బంగారం ధరలు రెండు శాతానికి పైగా పడిపోయాయి.
స్పాట్ గోల్డ్ 2.5 శాతం తగ్గింది. ఔన్స్‌కు 4,372.86 డాలర్లు పలుకుతోంది. జనవరి 2 తర్వాత కనిష్టాన్ని తాకింది. అంతర్జాతీయంగా బంగారం ధరలు పడిపోవడం వరుసగా తొమ్మిదో రోజు. నిజానికి కిందటి వారమే బంగారం ధర 10 శాతానికి పైగా క్షీణించింది. అదే సమయంలో, స్పాట్ వెండి కూడా బలహీనపడి, 3.2 శాతం పడిపోయి ఔన్స్‌కు 65.61 డాలర్లకు గత శుక్రవారం స్పాట్ మార్కెట్లో బంగారం 43 సంవత్సరాలలో అత్యధిక పతనాన్ని చూసి, 10 శాతానికి పైగా తగ్గి ఔన్స్‌కు 4,500 డాలర్ల దిగువన ట్రేడ్ అయింది.ఈ ఏడాది మొదట్లో గరిష్ట స్థాయిని తాకింది బంగారం ధర. జనవరి 29న 10 గ్రాములకు 1,93,096 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. నాటి రేట్ తో పోల్చుకుంటే దీని ధరలో 60,000 వరకు తగ్గుదల కనిపిస్తోంది. వటటండిదీ అదే పరిస్థితి. జనవరిలో 4,00,000 ను దాటింది వెండి కిలో ధర. ఇప్పుడు రూ.2,00,000 చేరువ అయింది. సగానికి పడిపోయింది. ఈ పతనానికి ఇక్కడితో బ్రేకులు పడే అవకాశాలు లేవని నిపుణులు అంచనా వేస్తోన్నారుూలర్ ఇండెక్స్‌లోని హెచ్చుతగ్గులు, ముడి చమురు ధరలు, కొనసాగుతున్న ఇరాన్ యుద్ధం వంటి కారకాల వల్ల ఇంకొన్ని రోజుల



పాటు బంగారం, వెండి ధరలు అస్థిరంగా ఉంటాయని ఫిన్ మార్ట్ ప్రతినిధి మనోజ్ కుమార్ జైన్ తెలిపారు. అంతర్జాతీయంగా బంగారం ఔన్స్‌కు 4,505 నుండి 4,440, వెండి 64.00 నుండి 60.00 డాలర్లకు పడిపోవచ్చని అంచనా వేశారు.ఎంసీఎక్స్ లో 10 గ్రాముల బంగారం ధర రూ. 1,30,000 వరకు క్షీణించవచ్చని పేర్కొన్నారు. వీటి రేట్లల్లో స్థిరత్వం ఏర్పడే వరకు కొనకపోవడం మంచిదని సూచించారు. చిన్న పెట్టుబడిదారులు ప్రస్తుత మార్కెట్ సద్దుబాటు కారణంగా ఎస్ఐపీ ద్వారా క్రమంగా కొనుగోలు చేయాలని సలహా ఇచ్చారు. సాధారణంగా విపత్తులు, ప్రపంచ ఉద్రిక్తతల సమయంలో బంగారం, వెండి ధరలు పెరుగుతాయి. మధ్యప్రాచ్య యుద్ధంతో ఉద్రిక్తతలు పెరిగినప్పటికీ వాటి ధరలు పడిపోవడం గమనించదగ్గ విషయం.
ఈ అసాధారణ పతనానికి అనేక కారణాలు లేకపోలేదు.

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

## మెగాస్టార్ చిరంజీవి కామెంట్స్ : భగ్గుమన్న ఏపీ నెటిజెన్లు



మెగాస్టార్ చిరంజీవి సామాజిక మాధ్యమాల్లో దారుణమైన ట్రోలింగ్ ను ఎదుర్కొంటున్నారు. తన సొంత రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ను పట్టుకొని పక్క రాష్ట్రం అని మాట్లాడటం,పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి అని మాట్లాడటంపై నెటిజన్లు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు.దీనికి సంబంధించి వెబ్ సైట్లలో ఏ వార్త చూసినా, యూట్యూబ్,ఫేస్ బుక్,ఇన్ స్టాగ్రామ్ లో ఏ వీడియో చూసినా దానికింద వందల సంఖ్యలో,వేల సంఖ్యలో చిరంజీవికి వ్యతిరేకంగా కామెంట్లు వస్తున్నాయి.ఇది చూసి మెగా అభిమానులు కూడా ఆశ్చర్యపోతున్నారు.తమ హీరోపై ఇంత వ్యతిరేకత ఉందా అనుకుంటున్నారు.ఎవర్ని చూసి ఎవరు స్ఫూర్తి పొందాలిమనం మాట్లాడేటప్పుడు ఆచితూచి మాట్లాడాలని పెద్దలు చెబుతారు. అయితే చిరంజీవి సాధారణమైన ఉద్దేశంతో అన్నప్పటికీ, అది అప్పటికే తీవ్ర వ్యతిరేకతను క్షణాల్లో మూటగట్టుకొచ్చింది. తెలంగాణ గద్దర్ అవార్డుల సమయంలో ఆయన ఆ వ్యాఖ్యలు చేశారు.దీంతో ఒక్కసారిగా నెటిజన్లు తగులు న్నారు.సొంత రాష్ట్రాన్ని పట్టుకొని పక్క రాష్ట్రం అన్నావంటే..నీకు రాష్ట్రం పై ఏమాత్రం ప్రేమ లేదని,ఇళ్లు కట్టుకొని హైదరాబాద్ లో స్థిరపడ్డారని విమర్శిస్తున్నారు. పన్నులు తెలంగాణలోనే కడుతున్నారు...మూడు రాజధానులకు మద్దతు పలికావు..నీ తమ్ముడు పవన్ కల్యాణ్ పై రాజకీయ దాడులు జరుగుతుంటే అడ్డుకోలేదని గుర్తు చేసిన నెటిజెన్లు...రేవంత్ రెడ్డి ముందు చంద్రబాబును చులకన చేసి మాట్లాడావని దాన్ని జీర్ణించుకోలేకున్నామంటూ పోస్టులు పెడుతున్నారు. ఎవరైనా అలా మాట్లాడతారా? రాజకీయ దురంధరుడైన చంద్రబాబు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న గద్దర్ అవార్డులను చూసి స్ఫూర్తి తెచ్చుకోవాలా? విడిపోయిన రాష్ట్రానికి సినీ ప్రముఖులెవరైనా మద్దతు పలికారా? అంటూ పెద్ద ఎత్తున ప్రశ్నిస్తూ కామెంట్లు పెడుతున్నారు.మిమ్మల్ని చూసిన తర్వాత చేయరుఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సినిమా టికెట్లు పెంచుకోవడానికి అనుమతులు తెచ్చుకుంటున్నారుకానీ ఒక్కరు కూడా వచ్చి చంద్రబాబును,పవన్ కల్యాణ్ ను కలవలేదని చెబుతున్నారు.కానీ వారు మానవత్వంతో టికెట్ ధరల పెంపునకు అనుమతిస్తున్నారన్న విషయాన్ని గుర్తుచేస్తున్నారు.వాస్తవానికి సినీ పరిశ్రమకు ఏం చేయాలనే విషయమై కూటమి ప్రభుత్వం వద్ద ఒక ప్రణాళిక ఉంది.కానీ మీలాంటి హీరోలను,దర్శకులను,నిర్మాతలను చూసినతర్వాత చెప్పుకొస్తున్నారు.

## స్టార్ హీరోలున్నా.. కేవలం ఈ విలన్లవల్లే బ్లాక్ బస్టర్ అయిన సినిమాలు

ఎంతోమంది సాధారణ హీరోలు స్టార్ హీరోలుగా మారారంటే అందుకు కారణం ఒక్కటే. వారు నటించే సినిమాల్లో బలమైన ప్రతినాయకుడు ఉండటంవల్లే. ప్రతినాయకుడు ఎంత శక్తివంతంగా, హీరోకు ధీటుగా ఉంటాడో, అప్పుడే హీరోయిజం అనేది కూడా బాగా ఎలివేట్ అవుతుంది. ఆ హీరో స్టార్ హీరో అవుతారు. అంటే శక్తివంతమైన విలన్లవల్లే స్టార్ హీరోలు అయినవారు మన దగ్గర ఎంతోమంది ఉన్నారు. విలన్ ఎంత బలంగా ఉంటే.. హీరో విజయం అంత గొప్పగా ఉంటుంది అనేది వెండితెర సత్యం. బాలకృష్ణ, మోహన్ బాబు హీరోలుగా నటించిన సినిమాల్లో మీరు గమనిస్తే విలన్లు అత్యంత శక్తివంతంగా ఉంటారు. సినిమాల్లో హీరోలకన్నా విలన్లుగా నటించి వారికన్నా ఎక్కువ గుర్తింపు తెచ్చుకున్నవారెవరంటే..నీలాంబరిని మించినవారు లేరుభారతీయ చలనచిత్ర చరిత్రలో విలన్ అనగానే అందరికీ గుర్తొచ్చే మొదటి పేరు 'నరసింహ' చిత్రంలోని నీలాంబరి. రమ్యకృష్ణ ఈ పాత్రలో ఒలికించిన అహంకారం, కళ్లల్లో కనిపించే కసి,




నరసింహపై ఆమెకు ఉన్న వింతైన మోజు వెరసి ఆ పాత్రను ఒక లెజెండరీ హోదాలో నిలబెట్టాయి. క్లైమాక్స్‌లో ఆమె మరణం కంటే, ఆ పాత్ర చూపించిన రాజసం ప్రేక్షకులకు ఇప్పటికీ గుర్తుండిపోతుంది. రమ్యకృష్ణ కెరీర్‌లోనే ఇది ఒక మైలురాయి. బాలీవుడ్ క్లాసిక్ 'షోలే'లో అంజద్ ఖాన్ పోషించిన గబ్బర్ సింగ్ పాత్ర విలనిజానికి ఒక కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది.

తెలుగు చిత్ర పరిశ్రమలో విలన్ పాత్రలతోనే సంచలనం సృష్టించిన నటుడు గోపీచంద్. 'జయం', 'నిజం', 'వర్షం' చిత్రాల్లో ఆయన చూపించిన క్రూరత్వం, మేనరిజమ్స్ హీరోలకు గట్టి పోటీనిచ్చాయి.

## ఉస్తాద్ భగత్ సింగ్ కాస్ట్లీ మిస్టేక్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం కలెక్షన్లు ఇండస్ట్రీని షాక్ కు గురి చేస్తోన్నాయి. గబ్బర్ సింగ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఈ హిట్ కాంబినేషన్ లో వచ్చినా ఆశించిన స్థాయిలో హైప్ లభించలేదు. ఈ వారం ప్రారంభంలో కలెక్షన్లు డల్ గా ఓపెన్ అయ్యాయి. థియేటర్ల వద్ద సందడి నామమాత్రంగానే కనిపిస్తోంది. ఈ మూవీ డిజాస్టర్ దిశగా సాగుతోందనే టాక్ ఉంది.

పవన్ కల్యాణ్ లేటెస్ట్ మూవీ ఓజీ సూపర్ హిట్. దీని తర్వాత వచ్చినా గానీ ఉస్తాద్ పై ఎలాంటి సానుకూల ప్రభావం పడలేదు. ఓవర్సీస్ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చివరి నిమిషం వరకు బయ్యర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో నిర్మాత స్వయంగా సినిమాను విడుదల చేయాల్సి వచ్చింది. ఓపెనింగ్స్ అత్యంత పేలవంగా నమోదయ్యాయి. విడుదలైన రెండో రోజు



నుంచే అమెరికా థియేటర్లలో పాసులు యాక్టివేట్ అయ్యాయంటే కలెక్షన్ల పరిస్థితేంటో అర్థం చేసుకోవచ్చు.సాధారణంగా స్టార్ హీరోలా సినిమాలకు తొలి వారం రోజులు ఎటువంటి పాస్ లను కూడా అలో చేయరక్కడ. టయర్-2, టయర్-3 హీరోల సినిమాలకు మాత్రమే ఓపెనింగ్ నుండీ పాసులకు అనుమతి ఇస్తారు. గ్రాస్ వసూళ్లు ఎంత నమోదైనా, పంపిణీదారులకు వాటా మొత్తం దాదాపు సున్నాకు పడిపోయిందని తెలుస్తోంది. హరి హర వీరమల్లు కంటే కూడా కలెక్షన్లు తక్కువగా ఉనాయని చెబుతున్నారు. ఈ మధ్యకాలంలో ఓ భారీ స్టార్ సినిమా ఇంత తక్కువ ప్రీమియర్ ఓపెనింగ్స్ సాధించడం ఇదే తొలిసారి.దర్శకుడు హరీష్ శంకర్ సత్తా ఉన్న కమర్షియల్ డైరెక్టర్. సినిమా ప్రారంభం నుంచీ ఉత్సాహంగా ప్రమోషన్స్ చేశారు.అయినా గానీ సినిమాను గబ్బర్ సింగ్ స్థాయిలో సూపర్ హిట్ గా నిలపలేకపోయారు. ధురంధర్ 2: ది రివెంజ్ తో కలిసి ఉస్తాద్ భగత్ సింగ్ ను విడుదల చేయడం ఓ కాస్ట్లీ మిస్టేక్ అయిందనే అభిప్రాయాలు ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉన్నాయి. నిజానికి- ఉస్తాద్ మూవీ ఈ నెల 26న విడుదల కావాల్సి ఉంది. ధురంధర్ తో పాటు విడుదల కావాల్సిన టాక్సిక్ వాయిదా పడటంతో ఇది ప్రీపోన్ అయింది. ధురంధర్ కు పోటీగా ఎంట్రీ ఇచ్చింది.

ఇది వసూళ్లను దెబ్బతీసిందనే వాదనలు కూడా ఉన్నాయి.

## పెద్ది రిలీజైతే మాకు వేరే ఆప్షన్ ఏం లేదు.. 'గాయపడ్డ సింహం' విడుదలపై దిల్ రాజు

టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ టైటిల్ రోల్ పోషిస్తోన్న చిత్రం 'గాయపడ్డ సింహం' కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో డైరెక్టర్ పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరిస్తున్న ఈ మూవీలో ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. సోమవారం ఏర్పాటు చేసిన ప్రమోషనల్ ఈవెంట్‌లో ఈ మూవీ మే 1న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని ప్రకటించారు. అంటే రాంచరణ్ నటిస్తోన్న పెద్ది రిలీజైన మరుసటి రోజే.టాలీవుడ్ నిర్మాత దిల్ రాజు ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో పంపిణీ చేస్తున్నారు. కాగా ఈవెంట్‌లో దిల్ రాజు మాట్లాడుతూ.. పెద్ది సినిమా అనుకున్న సమాయానికి అంటే ఏప్రిల్ 30న రాకుంటే మాత్రమే 'గాయపడ్డ సింహం' మే 1న థియేటర్లలో విడుదలవుతుందని అన్నాడు. గాయపడ్డ సింహం మే 1న విడుదల కానుంది. పెద్ది ఏప్రిల్ 30 గ్రాండ్ రిలీజ్‌కు ప్లాన్ చేశాం. ఇలాంటి ప్రత్యేక పరిస్థితుల




నేపథ్యంలో నేను గాయపడ్డ సింహం సినిమాకు థియేటర్లను కేటాయించలేనని టీం మెంబర్స్‌కు చెప్పాను.విడుదల వాయిదా వేయడానికి అంగీకరించాలని నేను వారికి చెప్పాను. ప్రమోషన్స్‌కు సంబంధించిన ప్రతీ విషయం చాలా ముఖ్యం. అందువల్లే ఈవెంట్‌ను నేడు నిర్వహించాం. రాంచరణ్ పెద్ది అనుకున్న టైంకు విడుదలైతే గాయపడ్డ సింహం ఒక వారం ఆలస్యంగా రావొచ్చని.. మాకు మరొక ప్రత్యామ్నాయం లేదని చెప్పుకొచ్చారు దిల్ రాజు.ఈ మూవీలో విష్ణు ఓయ్, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్ పాత్రల్లో నటిస్తున్నారు.

## తలైవా 173 క్రేజీ న్యూస్.. రజినీకాంత్ కోసం 83 లుక్స్ డిజైన్ చేశారా..



తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ ఈ చిత్రం నుంచి దర్శకుడు సుందర్ సీ తప్పుకోగా.. ఫైనల్‌గా డాన్, తేరి, మెర్సల్ సినిమాలను తెరకెక్కించిన డైరెక్టర్ సిబి చక్రవర్తి చేతుల్లో ల్యాండైంది. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తోంది.డైరెక్టర్ సిబి చక్రవర్తి ఈ సినిమాలో రజినీకాంత్ కోసం టాప్ లీడింగ్ డిజైనర్లతో కలిసి 83 డిఫరెంట్ లుక్స్‌ను డిజైన్ చేశాడట. ఈ లుక్స్‌లో 3 యూనిక్ స్పెషల్ గెటప్స్‌ను షార్ట్ లిస్ట్ చేశారని ఇన్‌సైడ్ టాక్. ఈ మూడు గెటప్‌లను వ్యక్తిగతంగా రివ్యూ చేసిన రజినీకాంత్ తనకు సూట్ అయ్యే ఉత్తమ మాస్ లుక్‌ను ఫైనల్ చేశాడని సమాచారం. మొత్తానికి తాజా వార్తతో ఇంతకీ తలైవా ఎంపిక చేసిన లుక్ ఎలా ఉండబోతుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. మరి రాబోయే రోజుల్లో సిబి చక్రవర్తి టీం నుంచి ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి.రజినీకాంత్ ప్రస్తుతం నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్ట్ చేస్తున్న సీక్వెల్ ప్రాజెక్ట్ జైలర్ 2 షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు. జైలర్ 2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని ఇప్పటికే రజినీకాంత్ క్లారిటీ కూడా ఇచ్చాడు. సీక్వెల్‌లో బాలీవుడ్ భామ విద్యాబాలన్‌తోపాటు కోలీవుడ యాక్టర్ సంతానం కీలక పాత్రల్లో నటిస్తున్నారని తెలుస్తుండగా.. మరి రాబోయే రోజుల్లో ఈ స్టార్ యాక్టర్లపై అఫీషియల్ అప్‌డేట్ ఏమైనా ఇస్తారేమో చూడాలి.

## మార్చి చివరి వారంలో ఎంటర్‌టైన్‌మెంట్ జోష్.. థియేటర్లలో చిన్న సినిమాలు,ఓటీటీల్లో ఇంట్రెస్టింగ్ కంటెంట్

చూస్తుండగానే మార్చి నెల చివరి వారం మొదలైపోయింది. ఈ నెలలో ఇప్పటికే పలు పెద్ద సినిమాలు బాక్సాఫీస్ వద్ద తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నాయి. ఇక ఇప్పుడు ఈ వారం చిన్న సినిమాల వంతు వచ్చింది. కంటెంట్ ఆధారంగా ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నంలో పలువురు యంగ్ హీరోలు, కొత్త కాన్సెప్ట్‌లతో ముందుకు వస్తున్నారు. ఈ వారం థియేటర్లలో రిలీజ్ కానున్న చిత్రాల్లో 'బ్యాండ్ మేళం' ముందంజలో ఉంది. 'కోర్ట్' మూవీతో గుర్తింపు పొందిన హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించిన ఈ చిత్రం బావ-మరదళ్ల ప్రేమ కథగా తెరకెక్కింది. గ్రామీణ నేపథ్యంలో యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ మూవీ మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది.అలాగే యంగ్ హీరో ప్రియదర్శి, ద్రిషిక చందర్ జంటగా నటించిన సైకలాజికల్ థ్రిల్లర్ 'సుయోధన' మార్చి 27న విడుదలకు సిద్ధమైంది. హీరోకి మాత్రమే కనిపించే ప్రత్యేక శక్తి చుట్టూ తిరిగే ఈ కథ ఆసక్తిని రేకెత్తిస్తోంది. కామెడీ ఎంటర్‌టైనర్‌లకు ఇష్టపడే ప్రేక్షకుల కోసం సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా నటించిన కూడా మార్చి 26న రిలీజ్ కానుంది. క్రికెట్ బ్యాక్‌డ్రాప్‌తో సరదా కథగా ఈ సినిమా రూపొందింది.మరోవైపు తమిళంలో రూపొందిన యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ 'యూత్' చిత్రం తెలుగు డబ్బింగ్‌తో మార్చి 26న విడుదల కానుంది. స్కూల్ నేపథ్యంలో సాగనున్న ఈ కథ యంగ్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉండనుంది.ఇక సంగీత దర్శకుడు, నటుడు జీవీ ప్రకాష్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'హ్యాపీ రాజ్' చిత్రం మార్చి 27న రిలీజ్ కానుంది. ఈ సినిమాతో ఒకప్పుడు టాలీవుడ్, కోలీవుడ్‌లో గుర్తింపు పొందిన హీరో అబ్బాస్ మళ్లీ ప్రేక్షకుల ముందుకు రావడం విశేషం.




## మైక్రో ఫైనాన్స్ మోసాలపై సింగర్ మంగ్లీ క్లారిటీ.. నా పేరుతో డబ్బులు వసూలు చేస్తే నమ్మొద్దు..

ప్రఖ్యాత ఫోక్ సింగర్ మంగ్లీ పేరుతో మైక్రో ఫైనాన్స్ వ్యాపారం జరుగుతోందని వస్తున్న వార్తలపై ఆమె ఘాటుగా స్పందించారు. తనకు అలాంటి ఎలాంటి వ్యాపారాలతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సోషల్ మీడియా వేదికగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కొందరు వ్యక్తులు మంగ్లీ పేరును ఉపయోగిస్తూ మైక్రో ఫైనాన్స్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారనే వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, "నా పేరుతో డబ్బులు సేకరిస్తున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం. నాకు ఆ వ్యక్తులతో గానీ, వారి ఫైనాన్స్ వ్యాపారాలతో గానీ ఎలాంటి సంబంధం లేదు" అని తెలిపారు.మంగ్లీ తన ప్రకటనలో , తనను మరియు తన కుటుంబ సభ్యులను చాలా మంది ప్రొఫెషనల్ ఈవెంట్స్ కోసం సంప్రదిస్తుంటారని చెప్పారు.



అయితే, ఆ ఈవెంట్స్‌కు సంబంధించిన ఆహ్వానాల వరకే తమకి పరిచయం ఉంటుందని, వారి వ్యక్తిగత వ్యాపారాల గురించి తాము ఎలాంటి బాధ్యత వహించబోమని స్పష్టం చేశారు. అలాగే, తన పేరును ఉపయోగించి మోసాలకు పాల్పడటం అన్యాయమని, ఇది తన వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కరెన్సీ వీడియోలు, ఫైనాన్స్ వ్యవహారాలకు తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని ఆమె మరోసారి క్లియర్ చేశారు.నా ప్రొఫెషనల్ ఈవెంట్స్ తప్ప నాకు ఎలాంటి వ్యాపారాలు లేవు. ఎవ్వరైనా నా పేరు చెప్పి డబ్బులు అడిగితే దయచేసి నమ్మకండి. అలాంటి మోసాలకు గురైన వారికి న్యాయం చేయాలని పోలీస్ శాఖను కోరుతున్నాను అని మంగ్లీ విజ్ఞప్తి చేశారు.

## ముంబై స్లమ్స్‌లో విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్ధన'




టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి రాహుల్ సంకీర్త్యన్‌తో చేస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా. విజయ్ మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కమిటవగా.. ఈ చిత్రానికి రౌడీ జనార్ధన అనే టైటిల్ కూడా ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది.ఈ చిత్రంలో గ్రాండ్ స్కేల్‌లో ఉండబోయే యాక్షన్ సీక్వెన్స్‌ను విజయ్ టీం డిజైన్ చేస్తుందట. ముంబై స్లమ్స్ ఏరియాలో రాబోయే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతుందట. ఇంటెన్స్, రియలిస్టిక్ యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ ఎపిసోడ్ ఉండనుందిని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విజయ్ దేవరకొండ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తుంది.రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో విజయ్ పాత్ర పేరు జనార్ధన్ కాగా, ఆయన నాన్న పేరు కూడా జనార్ధనేనని ఇన్‌సైడ్ టాక్. విజయ్ దేవరకొండకు 'రౌడీ' అనే ట్యాగ్ ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు రౌడీ టైటిల్‌తో సినిమా వస్తుండడంతో ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567